SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
మేనేజరు
ఆంధ్ర పత్రిక.

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 139

వెంకటరత్నమ్మ
గర్భిణీస్త్రీలకు కలుగువాంతులను మలబద్ధమును, వాతప్రకోపమును నివారించు ప్రత్యేకతకల్గినది
వెంకటరత్నమ్మ
పిల్లల ఆరోగ్యంకాపాడి ఉత్సాహంగా పెంచును
అన్నిషాపులలోదొరకును
తయారీదారులు సీతారామజనరల్‌స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ, సికింద్రాబాదు.

విజయవాడ, మంగళవారం 19 - 8 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు 12 పైసలు

ఇందిరాగాంధీ, జగ్జీవన్‌రామ్, ఫక్రుద్దీన్‌లకు సంజాయిషీ నోటీసులు

కాంగ్రెస్ అధ్యక్షునిచే జారీ

ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్ పి. సి. సి. అధ్యక్షులకు కూడా నోటీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 :

రాష్ట్రపతి ఎన్నికలో అధికార అభ్యర్థిని ఎందుకు వ్యతిరేకించినదీ సంజాయిషీ తెలుపవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని, ఆమె ఇద్దరు సీనియర్ సహోదరులు శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్, శ్రీ జగ్జీవన్‌రామ్‌లను పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప కోరడంతో కాంగ్రెసులో సంక్షోభం నేటిరాత్రి మరింత తీవ్రమైంది.

శ్రీ నిజలింగప్ప నేటిరాత్రి ఈ ముగ్గురు నాయకులకు విడివిడిగా లేఖలు వ్రాస్తూ, సభ్యులను స్వేచ్ఛగా వోటు చేయవలసిందిగా ప్రోత్సహించడంద్వారా వారు క్రమశిక్షణా రహితమైన తీవ్రవర్యలకు పాల్పడ్డారని తద్వారా పార్టీ శ్రేయస్సుకు హానికలిగించారని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ దర్బారీ సింగ్, బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మలకు కూడా ఇదే విధంగా సంజాయిషీ నోటీసులు పంపుతున్నారు.

ఈ నెలలో సమావేశమయ్యే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో వీటిపైన, ఇతర కేసులపైనా తీసుకోవలసిన తదితర చర్యలను గురించి నిర్ణయిస్తారు.

:o:

జనకాంగ్రెస్

రాష్ట్ర శాసనసభలో కొత్త పక్షం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18 : సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి శాసనసభలో డెమొక్రాటిక్ గ్రూప్ రద్దు అయినదని, దాని స్థానే జనకాంగ్రెస్ పక్షం ఏర్పడిందని నేడు శాసన సభకు తెలియజేశారు. ఈ పక్షంలో ఏడుగురు సభ్యులుకలరని, వీరి నాయకుడు శ్రీ కె. రామనాథం అని, తమకు విడిగా సభలో సీట్లు ఏర్పాటు కోరారని కూడా వివరించారు.

మిగిలిన సభ్యుల పేర్లు ఇవి: శ్రీయుతులు గోపిశెట్టి సంజీవరావు, కె. వెంకటేశ్వరరావు, ఎల్. సుబ్బానంద, పాండురంగారావు, డి. సత్యనారాయణ, వీరరాఘవరావు.

* * *

గవర్నరు ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై నేడు శాసనమండలిలో చర్చ ప్రారంభమైంది. 21వ తేదీ వరకు ఇది సాగుతుంది. 22వ తేదీ ముఖ్యమంత్రి సమాధానం చెబుతారు.

హుమయూన్ కబీర్ మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : మాజీ—విద్యుత్, పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ గుండెపోటువల్ల నేటి సాయంకాలం కాలధర్మం చెందారు.

నేటి ఉదయమే ఆయన పార్లింగ్టన్ ఆసుపత్రిలో చేరారు. ఆయనవయస్సు 64.

శ్రీ కబీర్ స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు సన్నిహిత సహచరుడు.

1906 ఫిబ్రవరిలో ఫరీద్‌పూర్‌లో కబీర్ జన్మించారు. కలకత్తాలోను, తర్వాత ఆక్స్‌ఫర్డ్‌లోను ఆయన విద్యాభ్యాసం చేశారు.

1931 నుంచి 1966 వరకు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులు. తర్వాత సంస్థను విడిచి బంగ్లా కాంగ్రెసులో చేరారు.

1957 నుంచి 9 సంవత్సరాలు ఆయన కేంద్ర మంత్రిగా ఉండి పౌర విమాన శాఖ, శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలు, పెట్రోలియం, రసాయనికశాఖల నిర్వహించారు. 1948 నుంచి 1956 వరకు ఆయన కేంద్రప్రభుత్వ విద్యాశాఖ, సలహాదారుగాను, కార్యదర్శిగాను పనిచేశారు. 1956 నుంచి 1962వరకుఆయన రాజ్యసభ సభ్యులు. 1962నుంచి లోక్‌సభసభ్యులు. గత సార్వత్రిక ఎన్నికలలో బంగ్లాకాంగ్రెసుటికెట్‌పై లోక్‌సభకు ఎన్నికైనారు.

హుమయూన్ కబీర్ కొంత కాలం విశ్వవిద్యాలయాల విద్యాభవనసంఘం అధ్యక్షుడుగా కూడా పనిచేశారు.

పాల్ఘాట్‌లో మతకలహాలు

34 మందికి గాయాలు

పాల్ఘాట్, ఆగస్టు 18 : నిన్న, నేడు ఇక్కడ జరిగిన తీవ్ర మత కలహాల సందర్భంగా గాయపడిన 34 మందిని ఇక్కడ ఆసుపత్రిలో చేర్చారు.

దోపిడీ కేసులను రిజిస్టరు చేసి 20 మందిని అరెస్టు చేసినట్లు పోలీసు వర్గాలవారు చెప్పారు.

ఉద్రిక్తంగా ఉన్న ఈ నగరంలో 10 రోజుల వరకు నిషేధాజ్ఞలు అమలు జరిపించారు. గట్టి పోలీసు గస్తీ ఏర్పాటు చేశారు. మలబార్ ప్రత్యేక పోలీసులను పిలిపించారు.

రైల్వే టిక్కెట్ల గదికి నిప్పు

మాల్కాగిరి స్టేషన్‌లో దుండగుల చర్య

హైదరాబాదు, ఆగస్టు 18 : మల్కాగిరి రైల్వే స్టేషన్‌లో టిక్కెట్లిచ్చే గదికి సుమారు 10, 15మంది దుండగులు మొన్నర ప్రొద్దు పెట్టగా కొట్టి రైలు టిక్కెట్లు కొద్దిగా కాలిపోయాయి.

పార్టీలో క్రమశిక్షణ అమలులో లోగుబాటులు అనేదివుండబోదు

కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగా వున్నంతకాలం పార్టీలో క్రమశిక్షణ పాటింపబడేటట్లు చేయడానికి కృషి నిస్తాయనీ వున్నానని శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ ప్రకటించారు.

ఈ విషయంలో తాను లొంగడంగాని, వెనుకడుగు వేయడంగాని జరుగదని కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు పొక్కి వక్కాణించారు.

రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో శాసనమధ్య సంఘటనలు పరిణామాలపై శ్రీ నిజలింగప్ప నేటి సాయంకాలం కన్నప్పటికీ ప్రకటన చేస్తూ తాను పేర్కొన్న ఈ ప్రకటన దేశం మొత్తంమీద ఉన్న అందరి కాంగ్రెసువాదులు, పార్టీ మద్దతుదారులు తప్పక సంకల్పాన్ని, ప్రయోజనాలను ప్రతిబింబిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పార్టీ ఎంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదీ సూచిస్తున్న దోరణిలో "నాకు షిత్ దేవుడు సహాయపడుగాక" అని కూడా ఆయన అన్నారు.

విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, సంస్థలో క్రమశిక్షణను కాపాడి తీరాలన్నారు. "అయితే పరస్పర అవగాహన ద్వారా పార్టీలో క్రమశిక్షణను మెరుగుపరచి దాన్ని పటిష్టం చేయాలనుకొంటే అందుకు అవసరమైన సర్దుబాట్లను నేను సిద్ధంగా ఉన్నాను" అని కూడా శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీ నిజలింగప్ప నేటి సాయంత్రం పదుగురు చేసిన ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు :

"నేడు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్నంతకాలం పార్టీలో క్రమశిక్షణ పాటింపబడేటట్లు చేయడానికి, కాంగ్రెస్ కార్యక్రమం, పిల్మ

(మిగతా 8 వ కాలంలో)



ప్రధాని శ్రీమతి గాంధి 22 వ స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా ఆగస్టు 15వ తారీఖున్న నుండి అక్షరాది ప్రజాసమూహాన్ని ఉద్బోధించారు.

రాష్ట్రపతి ఎన్నిక : ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 : రాష్ట్రపతి ఎన్నికలో వోటింగ్ పూర్తిగా రహస్యంగా వుండేటట్లు చేయడానికివీలుగా, వోట్ల లెక్కింపు విషయంలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు విచక్షణ అదేశాలను ఎన్నికల సంఘం నేడు జారీ చేసింది.

వోట్ల లెక్కింపు బుధవారం జరుగుతుంది.

రాష్ట్రపతి ఎన్నిక బాలట్ పత్రం ఏ పద్ధతులలో తిరస్కరింపబడేదీ ఒక బులెటిను ఎన్నికల సంఘం ఇచ్చింది.

వోట్ల లెక్కింపు సమయంలో వోటింగ్ రహస్యాన్ని కాపాడాలని, రాష్ట్రాల రాజధానులలో వోటు చేసిన పార్లమెంటు సభ్యుల బాలెట్ పత్రాలు, పార్లమెంటు భవనంలో వోటు చేసినవారి బాలెట్ పత్రాలతోపాటు లెక్కించాలని ఈ సంఘం ఆదేశించింది.

తెలంగాణ సమస్యకు ప్రభుత్వం పరిష్కారాన్ని సాధించాలి

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో పలువురి విజ్ఞప్తి: రౌండ్ టేబిల్ సమావేశానికి పిలుపునివ్వాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 18 :

శాసనసభల సమిష్టి సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత తెలిపే తీర్మానాన్ని నేడు శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. సరదారెడ్డి ప్రతిపాదిస్తూ, తెలంగాణా సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుకు దోహదకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఇరుప్రాంతాల నాయకులకు, ప్రజలకు విజ్ఞప్తి చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణాపాటు కాలనుప్రభుత్వంతెలిపించి, ఈ సమస్యను పరిష్కారాన్ని సాధించాలని పలువురు సభ్యులు హెచ్చరించారు.

ఆందోళన విరమణ, డిటెన్యూల విడుదలతో పాటు విద్యాసంస్థల పునః ప్రారంభం కూడా జరగాలని శ్రీ సరదారెడ్డి వాదించారు.

ప్రాంతీయ సంఘం అధికారాలను విస్తృతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోనందుకు శ్రీసరదారెడ్డి విచారాన్ని వ్యక్తం చేశారు.

రాజకీయ,పరిపాలనారంగాలలో—ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో—ఆంధ్రుల ప్రాబల్యం అమితంగా ఉన్నదన్న విమర్శను ప్రస్తావించి, తెలంగాణా ప్రజలలో గల భయాలను పెదరగొట్టేందుకు విద్యుచ్ఛక్తిబోర్డు, రోడ్డురవాణా సంస్థ మొదలైన ప్రభుత్వ సంస్థలలో తెలంగాణా ప్రాంతం వారికి అధిక ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.

మిగులు నిధులకు సంబంధించినంత వరకు ఉభయ ప్రాంతాల నాయకులు సమావేశమై ఏకగ్రీవంగా ఆమోదయోగ్యమైన ఒక అంగీకారానికి రావాలని కోరారు. దీనికి లోబడి, వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి సర్వ రకాలు 25 కోట్ల మొత్తాన్ని వెచ్చించేటట్లు చూడాలని కూడా శ్రీ సరదారెడ్డి కోరారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఆయన వ్యతిరేకిస్తూ, ఆంధ్రప్రదేశ్ విభజన తెలంగాణా ప్రజలకు ప్రయోజనకారం కాదన్నారు. విస్తృత రాష్ట్రం ఉదయం హెచ్చుగా ఉంటుంది. కనుక అన్ని ప్రాంతాలకూ ఆ ప్రయోజనకరమే అన్నారు.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద రాని ఉద్యోగుల విషయాన్ని పరిశీలించడానికి ఒక ప్రత్యేక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ సరదారెడ్డి సూచించారు. తెలంగాణాలోని ఉద్యోగులకు ఇరిగిన అన్యాయాలను తొలగించే కార్యక్రమం చాలా నెమ్మదిగాను, అసంతృప్తికరంగాను ఉన్నదన్నారు. దీనివల్ల స్థానిక ఉద్యోగులకు సంబంధించిన తత్కాలిక సంఘం తన నివేదికను గత మార్చి 7వ తేదీన సమర్పించింది కాని ఇంత వరకు గట్టి

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్ర బడ్జెట్టు : 23న ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18 : ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ఆగస్టు 23వ శాసనసభకు సమర్పిస్తారు. సెప్టెంబరు 5 నుంచి 9 వరకు దానిపై చర్చ జరుగుతుంది.

(2 వ కాలం తిరుగుతూ)

నాలు అమలు జరిగేటు చేయడానికి, పార్టీ ప్రజాస్వామ్యయుతంగా నిర్వహింపబడేట్టు చేయడానికి, అంటే విధానాల నిర్ణయం, అధికారంలో ఉండేవారిని నిర్ణయించడం సభ్యుల అభిమతాలకు అనుగుణంగా జరిగేటటు చేయడానికి నేను కృతనిశ్చయంతో ఉన్నాను.

ఇంతవరకు నేను వాగ్దానం చేయగలను ఈ విషయంలో నేను లొంగే ప్రశ్నలేదు. దేవుడు నాకు సహకరించాలని ప్రార్థిస్తున్నాను. ఈ నా మాటలు అందరు కాంగ్రెస్ వాదులు, దేశమంతటా మమ్ములను సమర్థించే అసంఖ్యాక ప్రజానీకం యొక్క అభిమతాలను, ప్రయోజనాలను ప్రతిబింబింప జేయగలవని నేను విశ్వసిస్తున్నాను"

సంస్థ వ్యవహారాలను పరిశీలించేందుకు ఈ వారంలో కాంగ్రెస్ కార్యవర్గం ఇక్కడ సమావేశ మవుతుంది.

తెలంగాణాపై కేంద్రం జోక్యం

లోక్‌సభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

తెలంగాణా సమస్య పరిష్కారానికి కేంద్రం జోక్యం చేసుకోవలసిందని నేడు లోక్‌సభలో సభ్యులు కోరారు.

తెలంగాణాలో తీవ్ర పరిస్థితి దుస్థితి మరుమైన చర్యలు ప్రభుత్వం గైకొనాలని కోరుతూ శ్రీ కె.ఎల్. గుప్తా (జనసంఘం) ప్రతిపాదించిన తీర్మానంపై నేడు సభలో అసంపూర్తిగా చర్చ జరిగింది.

రాష్ట్రపతి పాలను వెంటనే విధించాలని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు జనవాక్య సేకరణ జరపాలని తెలంగాణాకు చెందిన కాంగ్రెసు సభ్యులు ముక్తకంఠంతో కోరారు. పరిష్కారం కనుగొనేందుకు లాక్షణికి అఖిలపక్ష పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని వివిధ వర్గాల సభ్యులు సూచించారు.

పాత మైదానాలు ప్రాంతానికి చెందిన సభ్యులు శ్రీ ఎస్.వి. కృష్ణప్ప మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలోని ప్రాంతాల సాధక బాధకాలు పరిశీలించేందుకు రాష్ట్రాలవారీ ప్రత్యేక

(మిగతా 3 వ పేజీలో)

ప్రధాని రాజీనామా చేయాలి'

లోక్‌సభలో జనసంఘం సూచన: శ్రీమతి గాంధి పదవి విశ్వాసం పొందాలని రాజ్యసభలో ఎస్. ఎస్. పి. అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 18: రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పార్టీ మార్చివేయడం ఆలోచనలు వచ్చినందున ఆమె ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని నేడు లోక్‌సభలో జనసంఘం సభ్యుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్తా గట్టిగా కోరారు.

నేడు లోక్‌సభ సమావేశం కాగానే రాష్ట్రపతి ఎన్నికలో అనేకమంది మంత్రులు వోటింగ విషయంలో పార్టీలు మార్చారని ఏ మంత్రులు ఎవరికి వోటు చేశారో సభ్యులకు తెలియజేయవలసినదిగా ఆయన మంత్రులను ప్రశ్నించడం సాధ్యపడదని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి కూడా పార్టీ మార్చివేయడం పరిశీలన పట్టినందున ఆమె ముందుగా రాజీనామా చేయాలని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

శ్రీ సోమనాథరావు (పి.ఎస్.పి) శ్రీ గుప్తా అభిప్రాయంతో అభిప్రాయపడుతూ మంత్రివర్గం ఈ సభకు సమిష్టి బాధ్యత వహిస్తున్నదని రాష్ట్రపతి ఎన్నికలలో ఈ సమిష్టి బాధ్యత వ్యర్థమైనదని అన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. హనుమంతయ్య మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విధంగా పని చేస్తుందో సభ్యులు అతిత్వరలోనే చూస్తారని, కొంతమంది సభ్యులు పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలు కాగలవని చెప్పారు.

జనసంఘం సభ్యుడు ముందుగా ఎలాంటి నోటీసు లేకుండా గల ప్రశ్నించడం ఉచితం కాదని, అందుచేత పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అనుమతించడం లేదని సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ ప్రకటించారు.

సభాపతి అనుమతితో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే బాగుండేదని శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ అంటూ, పరిపాలన సమిష్టి నిర్వహించబడుతుందనే ఆధారంతో మంత్రులు ఎవరికి వోటు చేశారో సభ్యులకు తెలియనవసరం లేదని అన్నారు.

ప్రధాని మంత్రి కూడా పార్టీ మార్చివేయడం పరిశీలన పట్టినందున ఆమె ముందుగా రాజీనామా చేయాలని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీలో పెద్ద చీలిక వచ్చి వోట్లు కూడా చీలిపోయినందున పార్లమెంటులో కాంగ్రెసు పార్టీ మెజారిటీ స్థానాన్ని కోల్పోయినదని, ప్రధానమంత్రి పార్టీకి చెందినదో అప్పుడు ఎవరికీ తెలియదని శ్రీ కె. ఎల్. గుప్తా తూలిత వాట్లాడుతూ చెప్పారు.

రాజ్యసభలో ఎస్. ఎస్. పి సూచన

సభవారి విశ్వాసాన్ని పొందడానికి ప్రధాన మంత్రి వోటింగు తీసుకోవాలని నేడు రాజ్యసభలో సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యులు కోరారు.

అజెండాలో పేర్కొన్న ప్రకారం సభవారి ఎదుట తమ తమ పత్రాలు వుంచవలసిందిగా డిప్యూటీ చైర్మన్ శ్రీమతి నయొలెట్‌లాలా మంత్రులను కోరగా శ్రీ జి. మురారి (ఎస్

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ అంబికాదేవి శ్రావణోత్సవము జరపండి.
శాశ్వత సౌఖ్యముల బొందండి.
భారతి ఎరీలోకము కులోత్కులువారు కొత్త అధ్యాయము ప్రారంభిస్తున్నది.
ఈ శ్రావణ మాసము చాలా విశిష్టమైనది. [illegible] గృహిణీయా వెల రోజులలోను కనీసం ఒక్కరోజైనా శ్రీ అంబికాదేవి కుంకుమ పూజ చేసి 1001 తమలపాకులతో పూజచేసి సమర్పించగలరు.
అంబికా దర్బార్ బత్తీలను [illegible] ధరించి ధూపం తగిలించి
పూజావిధానమైన తరువాత యీ కృతి పాడుకొనవలసినది.
వినవమ్ము అంబికా విన్నవించెదనుమ్ము
ఈ జన్మలో మీరు నీవె దైవమ్ము సర్వ— విన
పుటినది మొదలు ని సేవయే మాన
నిత్య మాతన మమ్ము ఓ అంబికా తల్లి— విన
తనువంత ని సేవ చేసేటి భాగ్యమ్ము
కలుగ జేయుదువమ్ము ఓ అంబికా తల్లి— విన
కలతలే లేకుండ కాపాడుచూ వుండు
కరుణతో మమ్ములను ప్రోవుమెల్ల యామ్ము— విన
ఆయురారోగ్యముతో భోగభాగ్యములతో
నిను లిచ్చి గావవే ఓ అంబికా తల్లి— విన
రామచంద్రుని సేవ లందుకోవమ్ము
లోక కళ్యాణమ్ము గావించు మమ్ము— విన
[illegible] యీ [illegible] అంబికా దర్బార్ బత్తీలను వెలిగించుట చాలా [illegible]
అందుకోవమ్మ హారతి [illegible] అంబికా తల్లి (అం
హృదయమే కర్పూరముగా వెలిగించిన హారతి (అం
[illegible]సేంద్రియము లన్ని స్తుతియించె నీ నామము (అం
[illegible]మువే నీ కర్పూరాగ్ని అర్పించెదమమ్మ జననీ (అం
సకల కార్య జయము లొసగి సంకల్పసిద్ధి నొసగి (అం
అనసూయా సేవలను అందుకొనే అంబికా తల్లి (అం
భక్తిలో యీ ఆరాధన [illegible] అంబికాదేవి కరుణాకటాక్షాలు [illegible]

AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS, THE GOLDEN RURAL, VIJAYAWADA, INDIA.
అంబికా దర్బార్ బత్తీ తయారుచేయువారు :
అంబికా కెమికల్ ప్రోడక్ట్సు [కేశవర్ధిని]
ఏలూరు. [ఆంధ్ర ఎనేజ్]



రు. 500 నుండి రు. 12000 వరకు
ఋణము కొరకు వచ్చి
స్వంతబోయిన వివాహము, వ్యాపారము, ఇండ్లకు, కార్లు, స్కూటర్లు కొనుగోలుకు లేదా వాయిదాలలో సులభంగా చెల్లించుచున్నట్లు మీ ఇంటి వద్ద హామీలో ఉచిత ప్రత్యేక్షకోత్తరాలుండి.
KUBER FINANCE (P) LTD.,
SEETLA (K 26) AMRITSAR.

మద్రాస్ కార్పొరేషన్
స్పెషల్ డిపార్ట్‌మెంటు
S.W.D. No. H2/[illegible]-67
నోటీసు అభ్యర్థనలు
మూడవ సూచనలుపై కొరకై యున్నారు ఇప్పుడు కార్పొరేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటు పర్యవేక్షణలో 1వ నెంబరు స్కూలు [illegible] కొరకు, అర్హులు కానే పక్షము [illegible] 8-8-69 నాడు 11 గంటలకు [illegible] వేలములో పై పనులు పద్ధ తేలవలసియున్నవి. గరిష్ట అర్హులు, వేలము [illegible] ఇవ్వబడిన లెక్కలు [illegible] పై యిచ్చారు కాబట్టి ఒక్క యేడాదివరకు మాత్రమే వుండగలదు. ఈ వేలమునకు సంబంధించిన బయిన వివరములు (పైన పేర్కొన్న ఇంజనీరు, కార్పొరేషన్ ఆఫ్ మద్రాస్, రిపబ్లిక్ బిల్డింగ్స్, మద్రాస్-3, నారియండి నదినిను లోపల ఆఫీసులో, తేది 11 గంటలనుండి పొ 5 గం.ం వరకు ఉచితంగా తెలిసికొన వచ్చును.
మద్రాస్-3 | కమిషనర్,
9-8-69 | మద్రాస్ కార్పొరేషన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కాకినాడ యందలి ప్రభుత్వ శ్రీలంకా పాలిటెక్నిక్ నందు - ఆర్కిటెక్చరల్ కోర్సులో ప్రవేశము
నోటిఫికేషన్
ఆంధ్రప్రదేశ్ నందలి, మిగిలిన జిల్లాలో భువనేశ్వరంప్రాంతము, నెల్లూరు జిల్లాలోని ముంగల ప్రాంతములోనేగల, ఆంధ్రప్రాంతమునకు చెందిన స్త్రీ అభ్యర్థినులు మండిమాత్రము, కాకినాడ, ప్రభుత్వ స్త్రీల పాలిటెక్నిక్‌లోని మూడు యేండ్ల ఆర్కిటెక్చరల్ (డ్రాఫ్ట్‌మన్‌షిప్ నందలి ఆర్కిటెక్చరల్ కోర్సునందు ప్రవేశము పొందుటకై సదరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గారికి 25-8-1969 లోపల నందుకుండా చేరుకున్న దరఖాస్తులు పంపగోరడమైనది.
విద్యార్హతలు:
అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి. లేక మెట్రిక్యులేషన్, లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులు కావలెను. లేక, లెక్కలు అన్నవుల్లో ఎస్. ఎస్. సి. (సెకండరీ ఎడ్యుకేషన్ ఇంటర్ గ్రేడెడ్ పథకము ప్రకారము క్రొత్త X క్లాస్ పరీక్షయందు) ఉత్తీర్ణులై యుండవలెను.
అర్హతనిచ్చే పరీక్షయందు లన్ని నబ్జక్టులు ఒకే దఫా పరీక్ష లందు ఉత్తీర్ణులు మాత్రమే యీ కోర్సునకు దరఖాస్తు చేయుటకు అర్హులు.
వయోపరిమితులు:
తేది 31-8-1969 నాటికి అభ్యర్థులకు 15 యేండ్ల వయస్సు నిండి యుండవలెను. కాని 23 యేండ్ల నిండి యుండరాదు. షెడ్యూల్డ్ కులము మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు మాత్రము పై వయోపరిమితి మూడు యేండ్ల వరకు పొడిగింపబడును. ఈ కోర్సుకు ట్యూషన్ ఫీజులేదు. ప్రవేశము యిచ్చబడు అభ్యర్థులలో 30% విద్యార్థినులకు మెరిట్-కమ్-సీట్స్ స్కాలర్‌షిప్పులు నెలకు ఒకటికి రు. 40 వంతున ఒక్కొక్కరికి ఏడాదిలో 10 నెలల కాలము యివ్వబడును.
దరఖాస్తు ఫారములో, రిజిస్ట్రేషన్ ఫీజుకై ప్రిన్సిపాల్‌కు చెందేటు రు. 3/- విలువగల స్టాంపుల అతికించి, ప్రిన్సిపాల్, గవర్నమెంటు స్త్రీల పాలిటెక్నిక్, కాకినాడ, వారికి పంపవలెను. దరఖాస్తు పాదా కాగితముమీద యీ క్రింది వివరములతో నుండ వలెను.
1. అభ్యర్థిని పూర్తి పేరు (పెద్ద అక్షరములలో)
2. తండ్రి/సంరక్షకుని పేరు
3. అభ్యర్థిని పూర్తి అడ్రసు
4. వస్త్రములు (కులము ఆదాయపు పన్ను రేట్ ఎం. ఎల్. ఎ. రేట్ ఎం.ఎల్.సి.నుండి నేటివిటి సర్టిఫికెట్ పొందు, బయోడేటా లు జతపర్చవలెను.)
5. విద్యార్హత పొందిన పరీక్షలు (మార్కు జాబితాలు, అటెస్టెడ్ కాపీ జతపర్చ నందువలెను)
6. అభ్యర్థిని పుట్టిన తేదీ (పుట్టిన తేదీగల సర్టిఫికేట్ లేకపోతే ఆధారాలు అటెస్టెడ్ కాపీ జతపర్చవలెను)
7. అభ్యర్థిని షెడ్యూల్డ్ కులము లేక షెడ్యూల్డ్ తెగకు చెందినదియునదా (గవర్నమెంటు లేక స్థానిక సంస్థ నుండి సర్టిఫికేట్ జతపర్చ వలెను.)
8. అభ్యర్థిని అంగవైకల్యం తుర్పుంధ్యము కలిగియున్నదా (సివిల్ సర్జన్ నుండి పొందిన సర్టిఫికేట్ దాఖలు చేయవలెను)
9. అభ్యర్థిని ఎస్. సి. ఎ., ఎ. సి. ఎ. ప్రీలు, పాటలు అదనపు ఉపన్యాసం గమనం—అనగా వక్తృత్వ పోటీలు, చర్చలు పోటీలు, వ్యాస రచన పోటీలు వగైరాలందు పాల్గొనియున్నదా (ఆ సర్టిఫికేట్లు దాఖలు జతపర్చవలెను)
10. అభ్యర్థిని 18 యేండ్లకు పైబడిన పర్వీస్‌గల మాజీ సైనిక ఉద్యోగి లేక ఆర్మ్డ్ ఫోర్సుల్ యొక్క కుమార్తెయా.
దరఖాస్తు అందుకొనుటకు ఆఖరు తేది 25-8-1969. ఇతర వివరములకు ప్రిన్సిపాల్, గవర్నమెంటు స్త్రీల పాలిటెక్నిక్, కాకినాడవారి వద్ద తెలుసుకొనవలెను.
హైదరాబాద్ | డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

పాకిస్తానుకు అమెరికా నే ఆయుధాల సప్లయి: భారత్ తీవ్ర అభ్యంతరం

లోక్‌సభలో దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18:
పాకిస్తానుకు అమెరికా ఆయుధాల సరఫరా వల్ల భారత్ తీవ్ర ప్రాముఖ్యాన్ని, అమెరికా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

సంయుక్త సోషలిస్టు పక్షం నాయకుడు శ్రీ మధులిమాయే, తదితరులు ప్రశ్నించిన మీదట ప్రధాన మంత్రి నానాజీ దేశాయి బదులుగా ఒక ప్రకటన చేస్తూ, ఈ విషయంలో ప్రభుత్వం అమెరికన్ అధికారులతో సంప్రదిస్తూనే వున్నదని ఆయన తెలిపారు.

1965 సెప్టెంబరు 22 న ఆయుధాలు సప్లయిపై నిషేధం విధించిన తర్వాత 30 రోజుల నుంచి అమెరికా రహస్యంగా పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేస్తున్నదని, అమెరికా ప్రజాప్రతినిధుల సభ సభ్యుడు శ్రీ లారీ కాంప్లిన్ అమెరికా పార్లమెంటులో చేసిన ప్రకటన ఈ సావధాన తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ ప్రకటనకు సంబంధించిన వార్తలను ప్రస్తావిస్తూ, 1965 సంపూర్ణ కారణంగా ఆయుధాలసప్లయిపై నిషేధం విధించబడిందని గట్టిగా నొక్కి చెప్పబడినప్పటికీ, పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాలో అమెరికన్ ప్రభుత్వానికి జోక్యం ఉన్నదని శ్రీ కాంప్లిన్ చెప్పారని ఆయన అన్నారు.

1966 ఆరంభంలో పశ్చిమజర్మనీ నుంచి ఇరాన్‌ద్వారా 90 కాబర్‌జెట్ విమానాలు పాకిస్తాన్‌కు సరఫరా చేయబడినవి. సుమారు 17 నూసాల క్రిందట పశ్చిమజర్మనీ నుంచి ఇటలీ ద్వారా పాకిస్తాన్‌కు షెర్మన్ టాంకులు సరఫరా చేయబడినవి.

మారణాయుధాలు గాని ఆయుధాలను సప్లయి చేయడానికి వీలు కల్పించేందుకు 1969 ఆరంభంలో ఆయుధాల సప్లయిపై నిషేధాన్ని అమెరికా సడలించిందనీ, 1967 లో ఈ విధానం యింకా మార్చబడిందని శ్రీ దినేష్ సింగ్ చెప్పారు. అప్పుడు మారణాయుధాల విడిభాగాలు అమెరికానుంచి నేరుగా పాకిస్తాన్‌కు అమ్మడానికి, మూడవ దేశం ద్వారా మారణాయుధాల అమ్మకానికి అనుమతి

(మిగతా 4 వ పేజీలో)

'మాతృసంస్థకు జగ్‌జీవన్‌రామ్ ద్రోహం'

జమ్మూ హరిజనుల భండన

జమ్ము, ఆగస్టు 18: రాష్ట్రపతి పదవి ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. సంజీవరెడ్డికి, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ 'ద్రోహం' చేసిన చర్యతో రాము ఏకీభవించలేమని, మంత్రి పదవికి, పార్లమెంటు సభ్యత్వానికి ఆయన వెంటనే రాజీనామా చేయాలని జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర హరిజన సంక్షేమ సంఘం నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో తీర్మానించింది.

తీర్మానంలో క్రింది విధంగా వున్నది:
"శ్రీ జగ్‌జీవన్‌రామ్ పట్ల దేశంలోని హరిజనులందరికీ గౌరవం ఉన్నది. ఈయన తన పార్టీ అభ్యర్థిని వ్యతిరేకించడంద్వారా భారతదేశంలోని యావన్మంది హరిజనులకు ద్రోహం చేయడమే గాక, తన స్వంత పార్టీకే నష్టం పోటు పొడిచారు. తత్ఫలితంగా తాను కాంగ్రెసువాదినని చెప్పుకునే హక్కు కోల్పోయారు.
"సోషలిజం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం విధానాలతోను, హరిజన సముద్ధరణకు నిలబడివున్న గొప్ప కాంగ్రెసు పార్టీలో హరిజనులకు పూర్తి విశ్వాసం వున్నది"

భార్యా బిడ్డల హత్యకు పాల్పడిన విద్యావంతుని విచిత్ర చర్య

లంబాబాద్, ఆగస్టు 18: ఇచ్చాపురం కళాశాలలో అధ్యాపకుడైన ఒక విద్యావంతుడైన యువకుడు డాక్టరు తన భార్యను నాలుగు సంవత్సరాల బిడ్డను గంగానదిలో త్రోసివేయడమనే దారుణ కృత్యానికి ఒడిగట్టాడు. ఇచ్చాపురం పోలీసు భార్యను బిడ్డను తీసుకుని పోయి వంతెన మధ్యకు చేరగానే గంగా నది ప్రవాహంలోకి అర్ధాంగిని, బిడ్డను త్రోసివేసిన ఈ కళాశాల ప్రొఫెసర్ పరారీ అయినాడు. ఆ యువతి మాత్రం కొందరు పడవవాళ్ల రక్షించగా ప్రాణాలతో బయటపడ్డదిగాని, బిడ్డ మాత్రం గంగానదిపరవళ్లలో అంతరిక్షమందు పోయింది.

ఈ దంపతులు ఇరువురు ఇటీవల నుంచి ఇక్కడి సమీప గ్రామానికి నిన్న వచ్చారని పోలీసులు చెప్పారు. అటు తర్వాత భర్త తిరిగి తమ నగరం ఇటావాకు పోదామని వీరిని తీసుకుని వంతెనపైగా పోయి నగం దూరం కాగానే వారిని నదిలోకి త్రోసివేసి తన దారిన పోయాడట.

పోలీసులకు బిడ్డను కోల్పోయిన ఈ దురదృష్టవంతురాలు చెప్పినదాన్ని బట్టి ఆమెకు చదువులేదు కాని భర్త ఉన్నత విద్యావంతుడు. అతనికి మధ్య మరో విద్యావతితో ఆకర్షితుడైనాడు. అదే కారణంగా విద్యావతికోసం తన భార్యాబిడ్డల నిట్లా అంతం చేయాలనుకున్న ఈ విద్యావంతుడు పరారీలో వున్నాడు.

టెలీఆఫ్, ఆగస్టు 18: ఇజేల్ విమానాలు మాయిజ కాల్వ ప్రాంతంలోని ఈజిప్టు స్థానిక స్థావరాలపై నిన్న రాత్రి దాడి చేసి బాంబులు వేసినవని ఇజేల్ స్థానిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

అసెంబ్లీ చర్చలు తెలంగాణా సమస్య

(1 వ పేజీ తరువాయి)

చర్య తీసికోలేదన్నారు. ఉద్యోగులు ఉద్యోగులకు తెలంగాణా వారిని రిక్రూటు చేయడంలో బిల్లు స్థాయి సంభాషణ ఏర్పాటు చెయ్యాలని సూచించారు. పిల్లలలో లేక ఉద్యోగావకాశాలను గురించి విద్యార్థులకు గల భయాన్ని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉద్యోగావకాశాలను జర్క్రప్రభుత్వస్వీకరించడం వల్ల యీ సమస్య పరిష్కారం కాదని శ్రీ నరసారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బయటి నుంచి పారిశ్రామికవేత్తలను ఆకర్షించడానికి తగు వాతావరణాన్ని సృష్టించాలనీ, బారీ ఎత్తున పెట్టుబడి పెట్టక పోతే ఉద్యోగాలకు మంచి అవకాశం ఉండదని అన్నారు.

ఈ విషయానికి సంబంధించిన న్యాయ మూర్తి వాంఛూ సంఘం నివేదికను ప్రచురించడంలో ఆలస్యం జరగడంవిచారకరమన్నారు.

అన్ని లోపాలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక్కరే బాధ్యులని ముఖ్యమంత్రిపై చేసిన ఆరోపణను శ్రీ నరసారెడ్డి ఖండిస్తూ, ఆయా లోపాలన్నీ కాంగ్రెసుకా సర్వసాధారణమని, వీటన్నిటికీ ఒక్క శ్రీ బ్రహ్మానందరెడ్డియే బాధ్యులనడం సత్యదూరమని అన్నారు. ప్రభుత్వం లోపాలను శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరించడం హర్షనీయమంటూ, ఆ లోపాలను సరిదిద్దడానికి ఆయన కృషి చేస్తున్నారని అన్నారు.

తెలంగాణా రక్షణలను అమలు చేయక పోవడమే ఆందోళనకు మూల కారణమన్నారు. ఈ ఆందోళనలో అత్యంత దురదృష్టకరమైన సంఘటన విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోవడమన్నారు. ఇందువల్ల తలిదండ్రులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. రాజకీయ వేత్తలు ఒక చోట కూర్చుని విద్యార్థులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలనీ, అందువల్ల విద్యార్థులు తమ చదువులను కొనసాగించే వీలు కలుగగలదనీ అన్నారు. రాజకీయాలలో ఎంతమాత్రం జోక్యం చేసికోకుండా, కనీసం ఇప్పటినుండి అయినా చదువుల పట్ల శ్రద్ధ వహించవలసిందని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

బ్యాంకులను జాతీయం చేయాలన్న నిర్ణయాన్ని తీసికొన్నందుకు ప్రధాన మంత్రిని శ్రీ నరసారెడ్డి అభినందించారు.

తీర్మానానికి సి. వి. కె. రావు అభ్యంతరం

అంతకు ముందు శ్రీ సి. వి. కె. రావు (ఇండి) ఒక అర్జీపణను లేవదీస్తూ, తీర్మానం ప్రతిపాదనకు అభ్యంతరం చెప్పారు. గవర్నర్ తమ ప్రసంగాన్ని పూర్తిగా చదవ లేదన్నారు.

గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిగా చదవాలన్న నిబంధన ఏదీ లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి సభ నిబంధనలను పేర్కొంటూ, గవర్నర్ తమ ప్రసంగాన్ని చదివారా, లేదా అన్నది ప్రశ్న అన్నారు. శ్రీమతి పద్మజా నాయుడు గవర్నర్‌గా ఉన్నప్పుడు పశ్చిమ బెంగాల్ శాసన సభలో యిలాంటి పరిస్థితి వచ్చిందనీ, ఆమెను ప్రసంగం చదవకుండా నిరోధించారనీ, అంత ఆమె తమ ఉపన్యాసాన్ని చదివి నట్లుగా భావించవలసిందని చెప్పి వెళ్లి పోయారనీ అన్నారు. అప్పుడే సమస్యనుపట్టి పశ్చిమ బెంగాల్ హైకోర్టులో తెచ్చారనీ, తమ ప్రసంగాన్ని చదవకుండా గవర్నర్‌ను నిరోధించడం వల్ల తమ ప్రసంగాన్ని చదివినట్లు భావించాలని చెప్పడం సమంజసమేనని కోర్టు తీర్పు ఇచ్చిందని కూడా ఆయన చెప్పారు.

విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ, తమ ప్రసంగాన్ని ప్రారంభించగానే నిరోధించారనీ, కాని మన శాసన సభలో గవర్నర్ తమ ప్రసంగాన్ని చాలా భాగం నడివారనీ అన్నారు.

తీర్మానానికి అక్కినేని భాస్కరరావు మద్దతు

శ్రీ నరసారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ అక్కినేని భాస్కరరావు (కాం) బలపరుస్తూ, రాష్ట్ర సమగ్రతను కాపాడుకోవటం, నిధుల్ని కి దోహదం చేసే మార్గాలను విస్తరించాలన్నారు. తుఫాను వల్ల ఆంధ్రలో జరిగిన అపారమైన నష్టాన్ని పేర్కొంటూ మిత్రా సంఘం సిఫార్సులను అమలు చేయాలని కోరారు. నష్ట లైట్ల ప్రమాదాన్ని సత్వరంగా అరికట్టాలని కోరారు.

శ్రీ టి. సి. రాజన్ (స్వ) తెలంగాణా నాయకులను నిర్బంధంలో పెట్టి, లోజా మూడు వాలుగు లక్షల రూపాయల చొప్పున రక్షణ భటులపై వెచ్చిస్తున్నందువల్ల తెలంగాణా సమస్య పరిష్కారం గాదనీ, తెలంగాణా, రాయలసీమ ప్రజలకు ప్రభుత్వం దూరమైనదనీ విమర్శించారు. రాయలసీమ ప్రత్యేక రాష్ట్రాన్ని కోరడం లేదు కాని ఇప్పటివరకూ తగు చర్య తీసుకోనందుకే ఇట్టివి తప్పనిసరి అవుతున్నాయని అన్నారు. ఇంటికి వచ్చిన అల్లునికి ఒక గ్లాసు పాలిచ్చి పంచభక్ష్య పరమాన్నాలనే అని భావించుకొన్నప్పుడు ప్రభుత్వాన్ని నిందించారు. చివరకు తన ఇంటికి వచ్చినవారు ఒక పిత్తకాయ ఇచ్చి అబ్బుడు ఇదేమంగారుపీడకి, రసికా భావించుకోమన్న కథ చెప్పారు. శ్రీ పి.వి.జి. రాజేశ్వరరావు (మ. క.) సమగ్ర మూల సమస్యను పరిష్కరించవలసి ప్రభుత్వం నోలలోకగాములు గూర్చి ఎప్పుడు ఆలోచించలేదని అడిగారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించుకుంటుందని శ్రీ గిరిధరరావు హామీనిస్తూ, ఇప్పు హామీలన్నవే ఎప్పుడు అమలు జరిగినదీ ఆలోచించాలని భావించడం సమంజసంగాదన్నారు.

ముగులు విషయ జాగ్రత్తను మనమే పరిష్కరించుకోవాలనీ, అన్నాలుగోయాలనీ, నాలుగూ, ధర్నాలు మనవే కాదనీ, రాష్ట్రంలో రాజకీయ మార్పులు జరగాలనీ కోరారు. పోయిన మంత్రులు ప్రస్తుత మంత్రులకు తమకు గ్రీనులేదని నచ్చిన మంత్రులు ఆరోపణలు కానీ, మంచి వాతావరణం ఏర్పడాలని సూచించారు.

శ్రీ మారి సిద్దయ్యగారయణ (కాం.) జనవరి 16 న మహాసభలో జరిగిన బస్సుదాడి పిరి ఆరంభంగానే పరుగ్గంగా వర్ణించిన పెద్దలలో మరో సుందర బల్ల సమావేశగాని, కోడిగుడ్డు బల్ల సమావేశంగానే మన స్పులు మారగలవరకు లాభం లేదని హెచ్చరించారు. నిజంగా నిద్రపోయినవారి మీల్కొలువవచ్చునుగాని, దొంగ నిద్ర పోయినవారి ఎలా లేపగలరని ప్రశ్నించారు. అష్టసూత్ర ప్రణాళిక అమలుకు ప్రభుత్వంలో తోడ్పడాలని కోరారు. హత్యలు, బందిపోట్లు జరిపి పక్క లైటులపై హింసా మార్గంగాక మరేవద్దతిన దారికి తేగలమన్నారు. పశ్చిమ గోదావరికి ఉప్పుసేరు, కొర్లేరు, రామిలేరు పథకాలు అమలు చేయడానికి వెంటనే పని ప్రారంభించాలని కోరారు. రూ. 60 లక్షలను మించి హెచ్చు డబ్బు కేటాయించాలన్నారు.

శ్రీ బి. నరసింహారెడ్డి (అ.క.), గవర్నర్ ప్రసంగం పోలీసు ప్రసంగంగా ఉన్నదని విమర్శించారు.

రాష్ట్రంలో వచ్చిన తగాదా బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డిగారి మధ్య వచ్చిన పార్టీ కలహమేనని ఒక వంక ప్రత్యేక తెలంగాణా అంటూ ముందు రాష్ట్రపతి పాలన పెట్టాలనడంలో అర్థం ఏమిటని అడిగారు. రాష్ట్ర సమగ్రత ఉండాలనే విశాలాంధ్రలో ప్రజా రాజ్యం వచ్చినప్పుడే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెసు పరిపాలనలో ఈ సమస్య పరిష్కారం కాదని గత 22 ఏండ్ల పరిపాలన రుజువు చేసిందన్నారు.

శ్రీ రావిపాటి మహానంద (జ. కాం.) పిల్లల చదువు తెలంగాణాలో చక్కబడే మార్గం చూడాలన్నారు. 90 రూపాయల విలువగల తమ కళ్ల జోడును దుండగులు లాక్కుపోయారని, ఎందరో ఆస్తులు కొల్లగొట్టుకున్నారని ఇంకా ఎంత కాలం ఈ కష్టాలు సాగాలని అడిగారు. ఇక్కడి కొన్ని కార్యాలయాలు పిబ్బందిని ఆంధ్ర ప్రాంతానికి తరలించాలనీ ఆంధ్ర ఉద్యోగులు తెలంగాణాలోను, తెలంగాణా ఉద్యోగులు ఆంధ్రలోను కూడా వేయాలని అన్నారు. నెల్లూరుజిల్లాలో తుఫాను వల్ల దెబ్బతిన్న చెరువుల మరమ్మతుకు హెచ్చు ద్రవ్యాన్ని కేటాయించాలన్నారు.

శ్రీ యాళ్ల సూర్యనారాయణమూర్తి (కాం) ప్రాణాంతకులయిన నక్సలైట్లను అరికట్టక పోతే ప్రజాస్వామ్యానికే ముప్పు అని హెచ్చరించారు. తెలంగాణా సమస్య పరిష్కారం గాకపోవడానికి సమగ్ర ఆలోచన లోపమే అని గ్రహించాలన్నారు. తెలంగాణాలో జరిగిన సంఘటనలు తెలుగుజాతికే సిగ్గుచేటు తెచ్చేవిగా ఉంటే సామ్యవాదమైన స్నేహపూర్వకమైన శాంతియుతమైన పద్ధతిలో పరిష్కారాన్ని సాధించాలన్నారు.

శ్రీ దెజవాడ పాపిరెడ్డి (పి.డి.పి. 30 మంది మంత్రులు ఉండగా గవర్నర్ ప్రసంగంపై చర్చ జరిగేప్పుడు కనీసం ముగ్గురయినా లేకుండా ఒక్క మంత్రి ప్రసాద్ గారికి పాపం పరలోకానికి పోవడం బాగుండలేదన్నారు. శ్రీ పాపిరెడ్డి ఇలా అన్నారు: మనం ముందు సంఘటనలు చూద్దాం. 1. పరద నష్టం. 2. ప్రత్యేక రాష్ట్ర ఆందోళన. 3. మంత్రి వర్గ విస్తరణ (నవ్వు) మంత్రులు ఇంకా కరవు రాజులుగానో, కాటక రాజులుగానో పరిణమిస్తారు. ఇప్పుడు వరదరాజులయినారు. వరదబాధితులకు కేటాయించిన మూడు కోట్ల రూపాయలను పంచాయితీల పాలు చేయకుండా సరిగా ఖర్చు చేయించేట్లు చూడాలి. ఈ రోజులలో వరదలు, కుటుంబనియంత్రణ అంటేగాని డబ్బు రాదు. సంతానం నిరోధం పెట్టమన్నా ప్రభుత్వం కర్రూ విధిస్తుంది.

అసభ్య కరపత్రాల నిరోధించాలనే ప్రభుత్వమే కుటుంబనియంత్రణ సందర్భాలలో అరవేయి చూపించి పురుషుల్ని మీ సుఖం ఏ చేలిలోనే ఉంది అని వేసే బొమ్మలకు ఏమనాలో చూడండి. (నవ్వు). ఇక రాయలసీమకు ఒక అభివృద్ధి మండలి పెడతామని రాజాజీగారంలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. మేము నెమ్మకబడినవారం గామని రాయలసీమవారు సమ్ముకోరు. పశ్చాత్తాపజిల్లాలలో చేరే వీలు కల్పించలేదు. నిజంగా 13 తాలూకాలలోనే 11 నక్సలు తాలూకాలు వెనుకబడినవే. నెల్లూరుకు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలి.

శ్రీమతి అనసూయ: ఎటు వీలయితే అటు రాష్ట్రం పెంచడానికి నెల్లూరు వారు చూస్తారు.

శ్రీ సి.వి.కె. రావు: అందుకే నెల్లూరు సరిపాణి అన్నారు.

శ్రీ పసిరెడ్డి: పోస్టాఫీసు నెల్లూరు బయ్యం వాడుకోవడం తప్ప వేరే ఆలోచన చెయ్యరు.

భర్యలు తగ్గించాలంటూ మంత్రులసంఖ్య పెంచారు. రెండుస్థానాలు కేవలం ముప్పాతిక డబ్బుమంత్రు లయ్యారు. వీళ్ళంతా తిరుపతి నెడుతూ వుంటారు. రాబోయే మంత్రులను గూడా దృష్టిలో వుంచుకుని అందరికీ సరిపడే పెద్ద బస్సుకొంటే ఖర్చు తగ్గుతుంది. (నవ్వు). కొందరు మంత్రుల ఆకారాలు గూడా మాకు తెలియవు. కమతక హరి శాఖలు సరియైన చిరునామాలు దొరుకులేక పోతే ఒక పుస్తకం అచ్చొత్తస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఇచ్చిన క్షణ కళాలు నెడుతోంది. మంత్రులకు గూడా ఒక క్షణ పాటకాల తెరిస్తే బాగుంటుంది.

"ఇక ప్రజలే కాంగ్రెస్ అధ్యక్షుడుగా వున్నవారు మనుగా మంత్రులవుతున్నారు. ఆ మంత్రులైనవారికి పశువులశాఖ అప్పచెప్పటం ఆచారంగా వస్తోంది. పశువుల జాగారినుంచి తిమ్మారెడి గారికి ఇప్పుడు శ్రీ కాకానికి అదే శాఖ యిచ్చారు. ప్రదేశ్ కాంగ్రెసుకు పశువులకు సంబంధం ఏమో తెలియకుండా వుంది (నవ్వు). ఈ పశువులశాఖ సాధిస్తున్నదానిలో కృతివిద్యసంపర్కం ప్రధానం. వీరకాని వీర్య కాని అవుతారని భావిస్తున్నాను.

"ఇక తెలంగాణా సమస్య. దీనికి దూరంగా వున్నానని మామూలు పరిస్థితివస్తే తప్పుకొంటానని ముఖ్యమంత్రి అంటారు. ముఖ్యమంత్రి తప్పుకుంటేగాని మామూలు పరిస్థితి రాదని ప్రత్యర్థులంటారు. ఇది చిత్తుముందా చెట్టుముందా అన్న సమస్యగా తయారైంది. అందరూ కలిసి పిల్లల చదువులు పాడుగాకుండా బడుల్లోకి పిల్లల వెళ్లేటట్లు చూడాలి. తరువాత తెలంగాణావారికి ముఖ్యమంత్రిపదవి యివ్వవచ్చు. ఆ ఇచ్చేప్పుడు మమ్మల్నిగూడా సంప్రదిస్తే సంతోషిస్తాము."

శ్రీ చప్పిడి వెంగయ్య (ఇం.) ప్రసంగిస్తూ, తెలంగాణా ప్రత్యేకరాష్ట్రం ఏర్పరచి, బందులు, చర్చలు, స్పేహితులుగాను విడిపోవటంవల్ల గత్యంతరం లేదని గత ఏడుమాసాలుగా జరిగిన సంఘటనలు ఋజువు చేశాయని అన్నారు. ముఖ్యమంత్రి అందుకు చర్యతీసుకోవాలని సూచించారు. శ్రీ వెంగయ్య ఇలా అన్నారు:
"రాయలసీమలో ప్రభుత్వం తగుచర్య తీసుకోకపోతే ఆకలి బాధలు తప్పవు. క్రిందటి సమావేశానికి యిటలికి మూడు శాసనసభ్యులు. వసతి గృహం దగ్గిర శాసనసభదగ్గిర గట్టి బందోబస్తు. అల్లరులు జరిగిన రోజులలో రాజధానిలో తమ సిబ్బంది వున్నచోటికి వెళ్ళి ఒక మంత్రి అయినా మాకు అభయం ఇస్తే సంఘటన జరగటమైనా వున్నదా అని ఎదురు తున్నాను.

"మాకు వీరాలు భత్యాలు మాట దేవుడెరుగు. మర్యాదగా గౌరవంగా బ్రతికే మార్గం యీ శాసనసభ్యులు చూపాలేగదా అని ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులు అడిగితే ఏమీ సెలవేని స్థితిలో వున్నారు. వారు దాదాపుగా ఒంటరి జీవితాలే గడుపుతున్నారు. ఉద్యోగాల నిమిత్తం విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి వచ్చు. పన్నెండేళ్ళు కిందట వున్నాము. ఒక కుటుంబంలో కలసివున్నవాళ్లు కలతలు వచ్చాక విడిపోవటం లేదా? బంధంలో పొత్తు తగదు. ఈ ప్రభుత్వం పీసులు, సిఫార్సులు, బందులు, దమనకాండలు అనే నాలుగు నిమిత్తం నడుస్తోంది. పీసులంటే అందరికీ తెలుసు. చిన్నవిషయాలు గూడా సిఫార్సులు వుండాలి. శాసనసభ్యునికింతమట్టుకునిడితే అందం పదదుగనుక ప్రజలకు పనులు కావుమంటేడు. మా లిస్టులు పెడుతు సదరుమన ప్రజలు అంటారు. దమనకాండలు చేస్తే రాజ్యంగా కనిపిస్తుంది."

అందంతో సభ రేపు ఉదయం 8-30 గంటలకు వాయిదా పడింది.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 20

హైదరాబాద్-ఎ
408.4 మీ
ఉ. 6.30 సుప్రభాతం 6.35 భక్తి రంజని 7.15 వా. వి. ప్రభాకర్—వేణువు 7.40 సంగీత 8.30 సంగీత స్వరాలు. మ. 11 గం. ఉర్దూ పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళా సమాజం 1.40 పనిపాటలు
సా. 5.30 అంబడిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్య బృందం 6.45 వెలుగుబాట 7.15 పంటపిలుపులు 7.45 కుందులకేళి—వాటిక 8.15 చిత్ర తరంగిణి 9.15 రాగప్రస్తావ 9.45 లలిత సంగీతం 10.00 అంబటిపూడి శ్రీరామ మూర్తి వయొలిన్ 10.35 జన గణ మన.

మద్రాసు-ఎ
416.7 మీ
ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత మృదంగ 7.30 పి. విట్ఠబాబు—వీణ: 8.15 ఎమ్. ప్రభావతి 8.45 చిత్రతరంగిణి 9.15 వయొలిన్ 9.45 వాద్య సంగీతం 10.00 ఎమ్. ప్రభావతి 10.30 మధురగీతి
మ. 11.55 ప్రాంతీయవార్తలు 1.30 చిత్రతరంగిణి 1.45 వాద్యగోష్ఠి
సా. 5.30 సంగీత పాఠం 5.45 టి.నీల, ఎస్. ప్రేమ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రతరంగిణి 8.00 నాటిక 8.30 కొత్త పాటలు 9.30 వయొలిన్ 10.00 చిత్రతరంగిణి 11.00 జన గణ మన.

విజయవాడ
357.1 మీ
ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 8.30 హైదరాబాద్ వరి
మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళా సమాజం 1.40

పార్టీలో విభేదాల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ ఎం. పి. లకు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కాంగ్రెసుపార్టీలో విభేదాలు ఏర్పడ్డ రీచుకు వేసుకు ఎవరు ప్రయత్నం సమాధానపడి, కృతనిశ్చయంతో కూడి పని కృషి చేయవలసి అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నొక్కి చెబుతూ, కాంగ్రెసు పార్లమెంటు సభ్యులకు లేఖలు వ్రాసినట్లు నేడ ఢిల్లీ తెలియవచ్చింది.

కాంగ్రెసు సభ్యులు సమైక్యతతో వ్యవహరిస్తూ, పార్టీ సమస్యలకు అత్యంత ఆమోదించాలని కాంగ్రెసు పార్టీ మేలు దృక్పథానికి పార్టీ పవిత్రమైన లక్ష్యాలు నెరవేర్చడానికి తోడ్పడాలని ఆమె తమ లేఖలో విజ్ఞప్తిచేశారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక విధానం, అంతర్జాతీయ సంబంధాలలో ఏలింత విధానం కాంగ్రెసు పార్టీ సమస్యలని శ్రీమతి గాంధి వివరించారు.

తాను కమ్యూనిజాన్ని ప్రోత్సహిస్తున్నా నన్న ఆరోపణ దారుణమైనదని ప్రధాన మంత్రి గట్టిగా ఖండించారు.

తాను సమ్మిశ్రమైనదంటే ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సోషలిజం అనే సిద్ధాంతాలకు కమ్యూనిజంలో ఎట్టి సంబంధం లేదని ఆమె వక్కాణించారు.

గతంలో కాంగ్రెసు పార్టీ ఏ పంథాలో పని చేసినదీవివరిస్తూ సమిష్టి అభిప్రాయాన్ని తీసుకునే పద్ధతిలోనే కాంగ్రెసు పార్టీ ఎల్లప్పుడూ తమ సిద్ధాంతాలను రూపొందించుకున్నదని, ఇదే కాంగ్రెసు సంస్థకు శక్తి నిచ్చినదని ప్రధాని పేర్కొన్నారు.

పార్టీ లక్ష్యాలను ఆచరణలో పెట్టడంలో పార్టీ ఎల్లప్పుడు ధర్మబద్ధమైన పొరపాటు ప్రదర్శించినదని, ఈ పొరపాటు తిరిగి సరిచేయడానికి ఇదే తగిన సమయమని శ్రీమతి ఇందిరాగాంధి తమ లేఖలో వాక్కి చెప్పారు.

బ్యాంకుల జాతీయం గురించి శ్రీమతి గాంధి ప్రస్తావించి ఈ చర్యవలన పార్టీలోను దేశంలోనూ పెద్ద మార్పు వచ్చిందనీ, ఈ చర్యకు ప్రజల మద్దతు బాగా లభించిందని, ఈ మద్దతును ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీని పునరుజ్జీవింపజేయాలనీ కోరారు.

—:o:—

పాత మైసూరు అభివృద్ధిపై నిర్లక్ష్యం

మైసూరు శాసనసభలో వీరేంద్రపాటిల్ ఖండన

బెంగుళూరు, ఆగస్టు 18 : తెలంగాణా సమస్యలోలే, పాత మైసూరు ప్రాంతం ప్రజలకు న్యాయం చేకూర్చే అంశాన్ని పరిశీలించటానికి ఒక ఉన్నతాధికార న్యాయ సంస్థాన్ని నియమించే యోచన లేదని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడు మైసూరు శాసనసభలో పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని విభజించాలని కోరుతూ 30 మంది శాసనసభ్యులు ప్రధానికి టెలిగ్రాం పంపినట్టు తెలియదనీ, తమకు టెలిగ్రాం అందలేదనీకూడా శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

సహకార చక్కెర మిల్లు లకు సహాయం

రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు మిల్లర్ల విజ్ఞప్తి

అనకాపల్లి, ఆగస్టు 18: 1968-69 సం. పు "సీజన్"లో కోస్తాజిల్లాలలోని సహకార సంఘాల స్వామ్యంలో నడుపబడుతున్న చక్కెర కర్మాగారాలు, భరించలేని నష్టాలు ఇవ్వటంతో, ఆ పరిస్థితిని పరిశీలించి దక్షిణ భారత చక్కెర మిల్లుల సంఘం (ఆంధ్రశాఖ) కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ తెలియజేస్తున్నారు.

చక్కెర పరిశ్రమ కాలం ప్రారంభమై ఎన్నో సంవత్సరాలు కావస్తున్నా, ఆంధ్రప్రభుత్వము కూడా స్వేచ్ఛ మార్కెటు పద్ధతిలో సగటున క్వింటాలుకు 250 నుంచి 255 రూపాయల దాకా ధర పలుకుతుందని ఆశాభావంతో ఉన్నారు. ఇది ఎక్సైజు సుంకం కూడా కలుపుకున్న ధర. కాని పరిశుద్ధ మైన 200 రూపాయల ధర కూడా పలకడమేమిటి ఖర్చులన్ని కలిగివున్నవి. ఎక్కువ ఉత్పత్తి అయిన కారణంగా స్వేచ్ఛా మార్కెట్ ధర చెప్పుకోలేనంతగా పడిపోయినది. దీనికి తోడుగా ఎక్సైజు సుంకం అవరోహణ క్రమంలో పెరిగింది. దీనికి కారణంగా అన్ని ఫ్యాక్టరీల ఫలితాలుకూడా దెబ్బ తిన్నాయి. ఉత్పత్తిదారులకు క్వింటాలు 100 రూపాయలు చెల్లించాలి అంటే అర్థికంగా చాలా ఇబ్బంది అయినదిగా ఉంది.

ఆలోగా ప్రభుత్వం గనుక సహకార పంచదార ఫ్యాక్టరీలకు లగేజీలతగ్గ సహాయం చేయకపోతే రాబోవు పంచదార ఉత్పత్తి కాలం ఎనిమిదు నెలలకాలం ఇతరత్రా ఉన్న ఆర్థికపరమైనవి ఎదుర్కొనడం

(మిగతా 1వ కాలంలో)

రూ. 87.5 కోట్లతో 69-70 వార్షిక ప్రణాళిక

4వ ప్రణాళికపై ఇంకా నిర్ణయం జరుగ లేదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

69-70 "ఆంధ్రపత్రిక" (ప్రత్యేక) విలేకరి, ఆగస్టు 18: 5 సంవత్సరాలలో రాష్ట్ర ప్రణాళిక రు. 87.5 కోట్లు మేరకు కుదుంచడం ఖరారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి సభ్యుల ప్రశ్నలకు జవాబులిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వాటాను ప్రణాళిక ఇంకా తయారు కాలేదని చెప్పారు.

ఈ ప్రణాళిక సుమారు రు. 522 కోట్ల మేరకైనా ఉండాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో చర్చిస్తున్నదని అయన చెప్పారు.

రాష్ట్రానికి అవసరమైనదంటే రు. 650 కోట్లు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినది పోగా మిగిలిన రు. 360 కోట్ల ప్రణాళికను కేంద్రప్రభుత్వం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు రుణము, అప్పులను దృష్టిలో పెట్టుకుని, రు. 360 కోట్ల ప్రణాళికను మాత్రమే సంతరు చేయగలదని సూచించినదని ఆ ఏమాత్రమైనా ఈ పద్ధతిలో రాష్ట్రప్రభుత్వం తెప్పించి పెట్టి రు. 522 కోట్లు వరకు పెంచడానికి ప్రయత్నించగలరని కేంద్రం ఆలోచించి, ఒక్క సభ్యుడుమాత్రమే అభిప్రాయంలో ఉన్నదనీ, కనీసం రు. 522 కోట్లయినా ఇవ్వాలని తాము పదేపదే కోరుతున్నామనీ ముఖ్యమంత్రి వివరించారు.

(శ్రీయుతులు పూలా సుబ్బయ్యగారు వాణిజ్య పరిశ్రమలు, సి. పి. కె. రావు వేసిన ప్రశ్నలకు జవాబిస్తూ ముఖ్యమంత్రి శ్రీ యీ విషయాలు చెప్పారు.

—:o:—

తెలంగాణాపై లోకసభలో చర్చ

(ఆంధ్రపత్రిక రువాయి)

స్థిరీకరణ పథకం పరిధి పరిధి సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

వెనుకబడ్డ ప్రాంతాలు అసమాన అభివృద్ధి కేంద్రం సరిచేయడం లేనిచో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని కోరుతూ తమ పార్టీకూడా ప్రతిపాదించబడుతుందని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ యోగేంద్రశర్మ అన్నారు.

గురువారం సభలో చర్చ జరుగుతుంది.

అర్హతాభిప్రాయ, ఉద్యోగావకాశాలు వంటి వాటి విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను తొలగించేందుకు ఎలాంటి జాప్యం లేకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని జనసంఘం సభ్యుడు శ్రీ కవ్వర్‌లాల్‌గుప్తా కోరారు.

వివిధ అంశాలలో తెలంగాణా ప్రజలపట్ల విచక్షణ చూపబడుతున్నదన్న విషయంలో రెండు అభిప్రాయాలు లేవని, ఇదే చివరకు ఆందోళనకు దారితీసిందని, ఈ ఆందోళన ప్రారంభమై ఇప్పటికి ఎనిమిది మాసాలైనదని అరునా విశ్వాస సంక్షోభం ఏర్పడిందని, ఆయన ఆంధ్రప్రదేశ్ విభజనను తాను అంగీకరించడం లేదని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానంలో ముఖ్యమంత్రిగా తెలంగాణా ప్రాంతానికి చెందిన వారిని నియమించాలని, సత్వరంగా సమస్యను పరిష్కరించేందుకు అనువైన పరిస్థితిని కల్పించేందుకుగాను అలాగు చేసిన వారందరినీ విమర్శ చేయాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ విభజన ఇతర రాష్ట్రాలలో కూడా అలాంటి కోర్కెలకు దారి తీస్తుంది గనుక, వ్యక్తిగతంగా ఈ విభజనకు తాను వ్యతిరేకిస్తాను, కాని శ్రీ రెడ్డిని తొలగించి ముఖ్యమంత్రిగా తెలంగాణా వ్యక్తిని నియమించాలని తాను సూచిస్తానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషించేలా ఆ పరిస్థితి ఏర్పడాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ విభజన ఇతర రాష్ట్రాలలో కూడా అలాంటి కోర్కెలకు దారి తీస్తుంది గనుక, వ్యక్తిగతంగా ఈ విభజనకు తాను వ్యతిరేకిస్తాను, కాని శ్రీ రెడ్డిని తొలగించి ముఖ్యమంత్రిగా తెలంగాణా వ్యక్తిని నియమించాలని తాను సూచిస్తానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

దేశీయాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. యాత్రి అధ్యక్షతన ప్రభుత్వం నియమించిన పరిశీలన సంఘం చేసిన సిఫారసు ప్రకారం పురస్కరించుకుని కేంద్రం నిర్ణయానికి వచ్చింది.

షెడ్యూల్డు కులాలు, తరగతులకు కేటాయించిన ఉద్యోగాలలో పెద్దభాగం భర్తీ కావడంలేదు. ఈ అభ్యర్థులు ఆయా పదవులలో నియమించబడేందుకు తగిన అర్హతలు కలిగి వుండకపోవడమే భర్తీ కాకపోవడానికి కారణమని పేర్కొనబడింది.

శిక్షణ, సహాయ కేంద్రాల పథకం క్రింద ప్రథమంగా ధర్మవరం, బాపట్లా, బనగానపల్లి, నుద్రాసులలో కేంద్రాలు నెలకొల్పుతారు. వీటి ఫలితాలు ప్రోత్సాహకరంగా వుంటే ఈ పథకాన్ని ఇతర ప్రాంతాలకు విస్తృతం చేస్తారు

రు. 50 లక్షలతో రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధి పథకం

బుర్రానికి తిరుపతి దేవస్థానం వారికి విజ్ఞప్తి: మాధవరెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 18 : రాయలసీమ పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పరమపరి సెంటెంబరు రోజులలో ప్రభుత్వం ఏయోగాలే అవకాశం కలిగిస్తున్నదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి అభివృద్ధి మంత్రి శ్రీ మాధవరెడ్డి తెలిపారు. 50 లక్షల రూపాయలు ఖర్చుతో పరిశ్రమల పథకం రూపొందించినట్లు చెప్పారు. దేవస్థానం వారు బుర్రానికి చేసే ఖర్చు పోగా వారు దాని నుంచి వెనుకబడిన ప్రాంతాలకు తెలుపుతున్నారు.

అభివృద్ధి శాఖకు సంబంధించి అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి నేడు విలేకరులతో ఈ విషయం తెలుపుతూ రాయలసీమ ప్రాంతాన్ని ఒక ఎకరానికి లక్షరూపాయల 50 లక్షల రూపాయలు ఖర్చుతో పారిశ్రామిక పథకం రూపొందించినట్లు చెప్పారు. దేవస్థానం వారు బుర్రానికి చేసే ఖర్చు పోగా మిగిలిపోతే ఉండవలసిందిగా రాయలసీమ ప్రభుత్వాన్ని కోరుతున్నదని, ప్రభుత్వం రాయలసీమ కోర్కెను పరిశీలిస్తే, దేవస్థానంవారికి రాయలసీమలో భూమి దొరకాలంటే ఖర్చుతో కూడుక

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. శ్రావణ శు. షష్ఠి మంగళవారం

1969 సం. ఆగస్టు 19 మంగళవారం సూర్య : ష్ఠి : వ. 3.18, స్వాతి వ. 12.37 వర్జ్యం : ఉ. .11 మొదలు 7.47 వరకు.

1969 సం. ఆగస్టు 20 బుధవారం సూర్య : నక్షత్ర : వ. 2.16 విశా : రా. 12.5 వర్జ్యం : ఉ. 7.6 మొదలు 7.14 వరకు, రా. 3.54 మొదలు 5.26 వరకు.

ఆంధ్రపత్రిక

మీ శ్రేయస్సు యువరించి

రేపర యాప్రీయమైన తమ మనవంబునకు దా రొరులకు నవి పేయుకునికి

రాయలును పరమధర్మ వధములు కెల్లన్ (మహాభారతము)

రాయలసీమకు అభివృద్ధి మండలి

— — ః — —

రాయలసీమకు 40 మంది సభ్యులతో ఒక అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు. సమయం ఈ ప్రకటన చేయడానికి ముందు రాయలసీమ తాలూకా కాంగ్రెస్ సభ్యుల సమావేశం జరిగి నందువల్ల, అందులో ముఖ్యమంత్రి గూడా పాల్గొనుటం వల్ల, ఆ యన ఈ మండలి ఏర్పాటును గురించి ప్రకటించిన వివరాలు ఆ సమావేశంలో జరిగిన నిర్ణయాలుగా భావించడం సరిపోతుంది. కాని రాయలసీమ మహాసభ అధ్యక్షుడు శ్రీ బాసిరెడ్డి అదే సమావేశం అనంతరం పత్రికా విలేకర్లకు తెలిపిన విషయాలను బట్టి, ఈ పట్టు కొని అభిప్రాయ భేదాలు ఉన్నట్లు విదితం అవుతున్నది. శ్రీ బాసిరెడ్డి చెప్పిన దాన్ని బట్టిచూస్తే, ఈ అభివృద్ధి మండలికి చట్టబద్ధమైన అధికారాలు ఉండాలని, అది వట్టి సలహా మండలిగా మాత్రమే గాక, కార్యక్రమాలను ఒక వ్యవస్థగా ఏర్పరచుకుంటే ఏలుకుండటాన్ని రాయలసీమ సభ్యులు అభిప్రాయపడినట్లు వ్యక్తం అవుతుంది. అంటే ఇప్పుడు తెలంగాణాకు ఉన్న ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేసిన లేక ముందు ఏర్పాటు చేయవలసిన్నదని అధికారంలో ఉన్నవారు అనుకొంటున్న పద్ధతిలో నే రాయలసీమ అభివృద్ధి మండలి గూడా ఏర్పాటు చేయడం బాగుంటుందన్న అభిప్రాయం సభ్యులలో ఉన్నట్లు ఇందుమూలంగా నుమం చెప్పుకోవడానికి వలను పడుతున్నది.

మేము కొంతకాలం క్రిందట, రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు మూడు ప్రాంతీయ సంఘాలు ఉండటం బాగుంటుందని ప్రాసి ఉన్నాము. ఎందుచేతనంటే, రాష్ట్రంలో ఒక ప్రాంతానికి సంబంధించి ఒక ప్రాంతీయ సంఘం ఉన్నప్పుడు, ఆ ప్రాంతీయ సంఘానికి ఏర్పాటు చేయడానికి నిర్ణయాలు ఇవ్వడం, రాష్ట్రంలో ఇక్కడ ఏర్పాటు చేయడానికి నిర్ణయాలు ఇవ్వడం, ఏర్పాటు చేయడం ఒక్కటే ఉన్నప్పుడు రాష్ట్రంలో ఏర్పడి ఉన్న పరిస్థితి సంబంధించి మార్గం కనిపిస్తుంది.

— — ః — —

హైదరాబాద్, ఆగస్టు 18 : మీర్పేట్ వద్దనున్న సరోజినీదేవి కంటి ఆస్పత్రి వారి కొత్త లక్ష్మీస్టైట్ కటారాను దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని తరలించారు.

రాజకీయాలలో శోచనీయస్థితి

స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని పత్రికలు [illegible] ఆలోచించి [illegible] ఆలోచించి [illegible] ఎలాగో [illegible] తాము [illegible] ఉపయోగించుకున్న సందర్భాలు లేవు. ఈ పరిస్థితులు ఎందో [illegible] ఉన్నాయి. అభివృద్ధి [illegible] ఆలోచించి [illegible] ఎవరికీ [illegible] కాని ఏవి తీర్చు, కాని రాజకీయంగా అప్పుడప్పుడు పిల్ల చిల్లరకాలు జరుగుతున్నాయి. దేశం ఈ స్థితికి దిగజారి పోవటంలో అన్ని దిశలు మార్గం పనుచేస్తున్నట్లు కనిపిస్తున్నాయి.

కొన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు ఎలా [illegible] ఉన్నప్పుడు జరుగుతున్నాయి. అంటే ఉదాహరణకి ఏర్పడిన సంవత్సరాలలోను తక్కిన సంవత్సరాలలోను మనం స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకున్నాం. కొన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు మామూలుగా, మొక్కుబడిగా జరిగి పోయాయి. ఇవి విమానం కలిగినప్పుడు మనకు మొట్టమొదట ఎలా వంటి వైపరీత్యం కలిగింది, మన నిత్య జీవితంలో చరిత్రను, ఒక ప్రయోజనాన్ని ఎలా చూపించింది అ విషయాన్ని తృటి కాలం జ్ఞప్తికి తెచ్చాయి.

ఇదివరలో కూడా జాతీయ విధానానికి సంబంధించిన ముఖ్యాంశాలపై కాంగ్రెసు పార్టీలోను, బైటా కూడా అభిప్రాయ భేదాలు ఉంటూ వచ్చాయి. కాని అయితే ఎప్పుడూ జటిలమైన ఆర్థిక నిర్ణయాలను, రాజకీయ ద్వేషాలను కప్పిపుచ్చుకోవడానికి ఇంత ఇదిగా ఉపయోగించుకున్న సందర్భాలు లేవు. మత, అతివాద వర్గాల మధ్య స్పష్టంగా నిర్వచింపబడిన చీలిక ఉండి విధానం పట్ల గట్టి భేదాభిప్రాయాలు రావడంవల్ల వివాదం తలెత్తినా లేక ఇరువైపులు సంవత్సరాలుగా భారత్ సమర్థంగా అనుసరిస్తూ వస్తున్న ప్రజాస్వామిక, పార్లమెంటరీ వ్యవహార పద్ధతి తాలూకు నిబంధనల ప్రకారం నిర్వహింపబడే పోటీ రాజకీయ కార్యక్రమాలను గురించి ఏ విధమైన సంఘర్షణ తలెత్తినా ఎంతో వయంగా ఉండేది.

పరిస్థితి ఇలా లేదు సరికదా మనం ఎటువంటి వాతావరణంలో ఉన్నామంటే మనకు నిజాన్ని సగం వరకు మాత్రమే చెబుతున్నారు. విషయాలు చెప్పకుండా దాటుకుపోతున్నారు. ఏ వర్గానికి ఆ వర్గం గూడుపుఠాణీలు జరుపుతున్నది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. వ్యక్తిగతమైన, తీవ్రమైన విమర్శలు చేస్తూ, ఉత్తరాలు వ్రాస్తున్నారు. అర్ధరాత్రివేళ ఆ ఉత్తరాలను చేరవేస్తున్నారు. చిరునామాదారు వాటిని ఇంకా చదివే ఉండరు. వాటికి ఇంకా జవాబే వ్రాసి ఉండరు. ఆ లోగానే అవి పత్రికలకు సాక్ష్యాలు పోతున్నాయి.

ఎవరి పేర్లు చెప్పకుండా ఉండిపోతాయి. నాయకులనుని చెప్పుకోవలసిన వారిలో కొందరు రాయలసీమ మొదలైన రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అభివృద్ధి విషయం అంతే ఎదురాలు కావడం ధోరణిగా మాట్లాడుతున్నారు. కాశ్మీర్ కు, [illegible] కు సాత్యం పెట్టి మాట్లాడ్డం గూడా జరిగిపోతుంది. ఇటువంటి పరిస్థితి అక్కడక్కడ వస్తుంటే, రాష్ట్రంలో శక్తిగల ప్రాంతాల ప్రజలలో తమ హక్కుల విషయం గూడా ప్రమాదం ఏర్పడుతుందేమోనని వ్యవహరించడం తగునని అభిప్రాయం కలగడం సహజం.

రాయలసీమ వారిలో ప్రాంతీయ సంఘాన్ని, దాని అభివృద్ధిమండలిలోనూ తమ ప్రాంతానికి ఏర్పాటు కావడం అవసరమని అభిప్రాయం ఏర్పడిందంటే, అందుకు ఈ రకంగా రాష్ట్రంలో ఏర్పడిన్న పరిస్థితే కారణం. అప్పుడు ఇక మిగిలి ఉన్న పర్కార్లు అన్నీ పేరను పరగుతున్న ప్రాంతం విషయంలో గూడా అదేవిధంగా అనుసరిస్తూ వస్తున్న ప్రజాస్వామిక, పార్లమెంటరీ వ్యవహార పద్ధతి తాలూకు నిబంధనల ప్రకారం నిర్వహింపబడే పోటీ రాజకీయ కార్యక్రమాలను గురించి ఏ విధమైన సంఘర్షణ తలెత్తినా ఎంతో వయంగా ఉండేది.

పరిస్థితి ఇలా లేదు సరికదా మనం ఎటువంటి వాతావరణంలో ఉన్నామంటే మనకు నిజాన్ని సగం వరకు మాత్రమే చెబుతున్నారు. విషయాలు చెప్పకుండా దాటుకుపోతున్నారు. ఏ వర్గానికి ఆ వర్గం గూడుపుఠాణీలు జరుపుతున్నది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. వ్యక్తిగతమైన, తీవ్రమైన విమర్శలు చేస్తూ, ఉత్తరాలు వ్రాస్తున్నారు. అర్ధరాత్రివేళ ఆ ఉత్తరాలను చేరవేస్తున్నారు. చిరునామాదారు వాటిని ఇంకా చదివే ఉండరు. వాటికి ఇంకా జవాబే వ్రాసి ఉండరు. ఆ లోగానే అవి పత్రికలకు సాక్ష్యాలు పోతున్నాయి.

ఎవరి పేర్లు చెప్పకుండా ఉండిపోతాయి. [illegible] ఆలోచించి [illegible] ఎలాగో [illegible] తాము [illegible] ఉపయోగించుకున్న సందర్భాలు లేవు. ఈ పరిస్థితి ఎందో [illegible] ఉన్నాయి. అభివృద్ధి [illegible] ఆలోచించి [illegible] ఎవరికీ [illegible] కాని ఏవి తీర్చు, కాని రాజకీయంగా అప్పుడప్పుడు పిల్ల చిల్లరకాలు జరుగుతున్నాయి. దేశం ఈ స్థితికి దిగజారి పోవటంలో అన్ని దిశలు మార్గం పనుచేస్తున్నట్లు కనిపిస్తున్నాయి.

కొన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు ఎలా [illegible] ఉన్నప్పుడు జరుగుతున్నాయి. అంటే ఉదాహరణకి ఏర్పడిన సంవత్సరాలలోను తక్కిన సంవత్సరాలలోను మనం స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకున్నాం. కొన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు మామూలుగా, మొక్కుబడిగా జరిగి పోయాయి. ఇవి విమానం కలిగినప్పుడు మనకు మొట్టమొదట ఎలా వంటి వైపరీత్యం కలిగింది, మన నిత్య జీవితంలో చరిత్రను, ఒక ప్రయోజనాన్ని ఎలా చూపించింది అ విషయాన్ని తృటి కాలం జ్ఞప్తికి తెచ్చాయి.

ఇదివరలో కూడా జాతీయ విధానానికి సంబంధించిన ముఖ్యాంశాలపై కాంగ్రెసు పార్టీలోను, బైటా కూడా అభిప్రాయ భేదాలు ఉంటూ వచ్చాయి. కాని అయితే ఎప్పుడూ జటిలమైన ఆర్థిక నిర్ణయాలను, రాజకీయ ద్వేషాలను కప్పిపుచ్చుకోవడానికి ఇంత ఇదిగా ఉపయోగించుకున్న సందర్భాలు లేవు. నిత, అతివాద వర్గాల మధ్య స్పష్టంగా నిర్వచింపబడిన చీలిక ఉండి విధానం పట్ల గట్టి భేదాభిప్రాయాలు రావడంవల్ల వివాదం తలెత్తినా లేక ఇరువైపులు సంవత్సరాలుగా భారత్ సమర్థ

వారోత్సవాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ: బాలలకు మిఠాయి నాయకులపై కర్తవ్య బోధం

నిండుగా, ఆగస్టు 18: భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలల్లో జాతీయ పతాకావిష్కరణ గావించారు. బాలలకు మిఠాయిలు పంచిపెట్టారు.

స్థానిక వాసవ్య విద్యాలయంలో శ్రీ గోరా జాతీయ పతాకావిష్కరణ గావించారు. డాక్టర్ జి. సమరం ప్రసంగించారు. విద్యార్థులు ఆరాధక చర్యలలో పాల్గొనరాదన్నారు.

విద్యార్థులు క్రాంతి, భారతి, రాజ్యలక్ష్మి, రవి, దేవకి, కలి సౌభాగ్యలక్ష్మి, శాయిచందర్‌లు ప్రసంగించారు.

నందిగామ

వివేకానంద విద్యానికేతన్‌లో నందిగామ బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. ఉమామహేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ గావించారు. పాటశాల సీనియర్ యిన్‌స్పెక్టర్ శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు ప్రసంగించారు.

బహిరంగసభకు శ్రీ తుర్లపాటి మార్కండేశ్వరరావు అధ్యక్షత వహించారు.

నందిగామ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గుత్తికొండ శ్రీరాములు, శ్రీ చెరుకుపల్లి వెంకటస్వయ్య, డా. జయంతిరాకుళయ్య, శ్రీ మంకరవెంకట్రావు, శ్రీ కొంగరగిరి కృష్ణమోహన్ రావులు ప్రసంగించారు. విద్యానికేతన్ ప్రదానోపాధ్యాయులు శ్రీ కె. రామమోహనరావు ప్రసంగించారు.

తిరువూరు

తిరువూరు పంచాయితీ సమితి కార్యాలయంపై బి.డి.ఒ. ఇన్‌చార్జీలు శ్రీ కె. వి. రామారావు జాతీయ పతాకావిష్కరణ జరిపారు. పాటశాల బాలబాలికలు వూరేగింపుగా వచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు. బాలలకు మిఠాయి పంచిపెట్టారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందినవారికి ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. లక్ష్మీనారాయణ శాస్త్రి బహుమతులు అందజేశారు.

చిల్లకల్లు

చిల్లకల్లు పంచాయితీ సమితి కార్యాలయం వద్ద అప్పర్ ప్రయిమరీ పాటశాలవద్ద సమితి అధ్యక్షులు శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ పతాకావిష్కరణ గావించారు.

షేర్‌మహమ్మద్ పేటలో ప్రాథమిక పాటశాలలో యువతల్లిదండ్రులు బహూకరించిన రేడియో సెట్‌కు ప్రాథమిక పాటశాలలో శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ ప్రారంభోత్సవం గావించారు.

బి. డి. వో. శ్రీ జె. రామకృష్ణ ద్వితీయ పతాకను ఆవిష్కరించారు. సభకు శ్రీ బడే సామయ్య అధ్యక్షత వహించారు. పాటశాల ఒక గది నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని తాను భరిస్తానని శ్రీ ఎం. శివాజీ చెప్పారు. పాటశాలలో వసతి పురుగుదలకు ఒక నెల జీతాన్ని యిస్తానని ఉపాధ్యాయుడు శ్రీ సిహెచ్. పిచ్చయ్య చెప్పారు. యువజన కాంగ్రెసు కార్యాలయానికి సమితి అధ్యక్షులు ప్రారంభోత్సవం చేశారు.

జగ్గయ్యపేట

జగ్గయ్యపేటలో పంచాయితీ కార్యాలయం వద్ద శ్రీ పానినేని విశ్వనాథం జాతీయ పతాకం ఆవిష్కరించారు. విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి కార్యాలయం వద్ద కూడా ఆవిష్కరించారు. సహకార దియ్యం మిల్లు వద్ద శ్రీ ఆర్. గోపాలకృష్ణమూర్తి, గాంధీజీ విగ్రహంవద్ద శ్రీ చోడవరపు బాబయ్య పతాకావిష్కరణలు గావించారు.

శ్రీ జి. ఎస్. కళాశాలవద్ద ప్రిన్సిపాల్ శ్రీ విశ్వేశ్వరయ్య పతాకావిష్కరణ గావించారు. శ్రీ రవీంద్రచంద్రచౌధురి ప్రసంగించారు. వాలీబాల్ బ్యాడ్‌మింటన్ బ్లాకు స్థాయి ఆటల పోటీలు జరిగాయి.

సామర్లకోట

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా యిక్కడి శ్రీ వేణుగోపాల కళాకేంద్రంలో వీణ, నాట్య విభాగాలకు శ్రీ ఎం. జి. కూర్మా ప్రారంభోత్సవం గావించారు.

అతిథి కళలను ప్రోత్సహించవలసిందిగా శ్రీ ఎం. జి. కూర్మా కోరారు.

శ్రీ వేణుగోపాల కళాకేంద్రం కార్యదర్శి శ్రీ జి. సుబ్బారావు వందనసమర్పణ చేశారు.

తణుకు

23 వ స్వతంత్ర దినోత్సవములు ఈ ఏడు ఆనందోత్సాహంతో జరుపుకున్నారు. తాలూకా ఆఫీసులో తహశీల్దార్ శ్రీ గూడా నరసింహం, సబ్‌కోర్టు వద్ద సబ్‌జడ్జి శ్రీ పాటిబండ రామకృష్ణ, టవున్‌హాలు వద్ద శ్రీ తేతలి రామచంద్రరావు, పాలిటెక్నిక్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శ్రీ వి. జె. మోహనరాజు విట్నూరి ఇంద్రయ్య ఆర్ట్సుకళాశాలవద్ద ప్రిన్సిపల్ శ్రీ ఆర్. కె. బాబు, పంచాయితీ ఆఫీసు వద్ద ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ ఎన్. వెంకట నారాయణ, మున్సిఫ్ కోర్టు వద్ద మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పెద్దా బాకలో శ్రీ కప్పుల అమ్మయ్యర్ జాయింట్ కలెక్టరు శ్రీ ఎం. ఎగరపేసి బాలురకు మిఠాయిలు పంచి పెట్టారు. బహుజన్ సాధన పాటశాలవద్ద హెడ్‌మాస్టర్ శ్రీ కర్రి పుల్లయ్యనాయుడు, గరల్స్ హైస్కూలు వద్ద శ్రీ శశిని శీతాపతిరావు పతాకాలను ఎగురవేశారు. ఎన్. సి. సి. బాలురు కవాత్ చేశారు.

సాయంకాలం వినోదవినోద సమాజవద్ద డా. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతను జరిగిన సభలో ఐక్యరాజ్య సమితిలో (అమెరికాలో) పని చేస్తున్న ఆంధ్రుడు గండికోట వెంకట సుబ్బారావుగారు ప్రసంగిస్తూ, యువకులు సమాజం శ్రేయస్సునకు, సామ్యవాద వ్యవస్థ కొరకు, బహుజన శ్రేయస్సు కొరకు పని చెయ్యాలి అని ఉద్బోధించారు. శ్రీయుతులు డా. తమ్మన కృష్ణమాచార్యులు, పంచెబట్ట సుబ్బారావు, కాట్రాలపల్లి సుబ్బారావు, చేనకొండ గంగాధరరావు ప్రసంగించారు. శ్రీ ఎల్లూరి శ్రీహరి చెట్రా విగ్రహానికి పూలహారం వేశారు.

సాయంకాలం కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యాన గాంధి నాక్‌లో శ్రీ కల్లంది భీమరాజు అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ధ్యాంయట్ జాతీయం చేసినందుకు శ్రీ వి. వి. గిరి విజయాన్ని ఆకాంక్షిస్తూ శ్రీయుతులు వంకా నత్యనారాయణ, సిహెచ్. సుబ్బరాజు, ఎమ్. వి. యస్. కుమార్, కె. సుబ్బారావుగార్లు ప్రసంగించారు.

ఏలూరులో డిగ్రీ తరగతులు

ఏలూరు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలకు ఈ సం. నుంచి బి. ఎ., బి. కాం., బి. ఎస్. సి., డిగ్రీతరగతులకు అనుమతి లభించింది. బి.ఎ. 80, బికాం 80, బి. ఎస్. సి. 45 సీట్లకు అనుమతి లభించినట్లు తెలుస్తోంది.

శ్రీకాకుళం

శ్రీకాకుళం, ఆగస్టు 17: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి భద్రగిరి కురుపాం, సీతంపేట, కొమ్మూరు, కుమ్మగడ్డ మందాస ప్రాంతాలనుంచి డి.పి.ఆర్.ఒ. ఆధ్వర్యం లో 120 మంది గిరిజనులను శ్రీకాకుళంకు తీసుకువచ్చారు. వారికి రానుపోను ఉచిత ప్రయాణ సౌకర్యం సమకూర్చారు.

వారు స్వాతంత్ర్య దిన వేడుకలలో పాల్గొన్నారు. డి.పి.ఆర్.ఒ. శ్రీ ప్రకాశరావు వారిని మరు రోజున విహారయాత్రకు కూడా తీసుకు వెళ్లారు. ముఖ్యమైన స్థలాలు చూపించారు.

16వ తేదీ ఉదయం కలెక్టరు కార్యాలయ బంగ్లాకు తీసుకువెళ్లారు. ఆర్.డి.ఒ. శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, డి.హెచ్.ఒ. శ్రీ వేణుగోపాలరావు, ఆర్.టి.ఒ. శ్రీ నాగేశ్వరరావు, తహసిల్దార్ శ్రీ కె. చంద్రశేఖరరావు కలెక్టరు పి.ఎ. శ్రీ పి. భూషణంలు హాజరయినారు.

ప్రతివారికి పట్టాలు, గిత్తలు, విత్తనాలు మొదలయినవాటి అని కలెక్టరు విచారించారు.

బంజరు భూముల పట్టాలు, గిత్తలు, ఉచితంగా విత్తనాలు, నీటిపారుదల సౌకర్యాలు కావాలని వారు కలెక్టరును కోరారు.

అన్ని విధాల సహాయం సమకూరుస్తామని కలెక్టరు శ్రీ బి.ఎన్. యుగంధర్ చెప్పారు.

వ్యవసాయ అసిస్టెంట్ల స్కేళ్ళ పెంపుదల

మంత్రి కాకానికి వినతిపత్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18: రాష్ట్ర ప్రభుత్వంలోని సాంకేతిక పట్టభద్రులకు యిస్తున్న జీతపు స్కేళ్లను తమకు కూడా వర్తింప చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంకు విజ్ఞాపత్రం సమర్పించింది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అసిస్టెంట్ సంఘం ప్రతినిధులు రాష్ట్ర వ్యవసాయ మంత్రిని కలుసుకుని ఒక వినతి పత్రం సమర్పించినట్లు సంఘ కార్యదర్శి శ్రీ ఎ. అప్పారావు తెలియ చేస్తున్నారు.

మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం వీరు చెప్పినది శ్రద్ధగా విని, వీరికి అన్యాయం జరుగుతున్నట్లు అంగీకరించి, తమ శక్తివంచన లేకుండా సహాయం చేయ గలమని వాగ్దానం చేశారు. తమ జిల్లాలలో పర్యటించినప్పుడు యిదేమోస్తరు వినతి పత్రాలు అసంఖ్యాకంగా అందుతున్నట్లు కూడా మంత్రి చెప్పారు.



ఖమ్మంజిల్లా మధిర పంచాయతి సమితిలోని దెందుకూరు రైల్వే హాల్టింగ్ స్టేషనును ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 13వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమంలో వైద్యుల పాత్ర

కాకినాడ టీబీ టెక్నిక్ శిబిరం ప్రారంభిస్తూ వైద్యశాఖ డైరెక్టర్ ఉద్బోధ

కాకినాడ, ఆగస్టు 18: స్త్రీలకు గర్భనిరోధక ఆపరేషన్‌లు చేసే సమూహిక ట్యూబెక్టమీ శిబిరానికి ఉదయం రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు శ్రీ భూషణరావు ఇచ్చట ప్రత్యేక ఉత్సవంలో ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సవానికి జిల్లాకలెక్టరు సతీమణి శ్రీమతి శాంతా కృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా వైద్యశాఖాధికారి డా. దేశయ్య ప్రసంగిస్తూ, 1967—68లో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో రాష్ట్రంలోని జిల్లాలలో తూర్పు గోదావరి జిల్లాకు అగ్రస్థానం లభించిందనీ, ఉత్తమ కుటుంబ నియంత్రణ కేంద్రానికి యిచ్చే బహుమతి రాజమండ్రి వైద్యాలయానికి లభించిందని చెప్పారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో శ్రద్ధ వహిస్తున్నందుకు ఆయన జిల్లా కలెక్టరుకు ధన్యవాదాలు తెలియ జేశారు. జిల్లాలో 114 కుటుంబ నియంత్రణ కేంద్రాలు వున్నట్లు ఆయన అన్నారు.

శ్రీమతి కాంతా కృష్ణన్ ప్రసంగిస్తూ జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం విజయవంతం కావటానికి అధికారులు జరిపిన కృషి కారణమని ప్రశంసించారు.

శిబిరానికి వైద్యశాఖ డైరెక్టరు డా. భూషణరావు ప్రారంభోత్సవం చేస్తూ, జిల్లాకలెక్టరు చేసిన ప్రశంసాత్మక కృషిని శ్లాఘిస్తూ కలెక్టరుకు కృతజ్ఞత తెలిపారు.

భారతదేశంలో యిప్పుడు 50 కోట్ల 2 లక్షలమంది జనాభా ఉన్నారని ప్రతి సంవత్సరం 1 కోటి 30 లక్షల మంది పిల్లలు పుడుతున్నారని అన్నారు. జనాభా పెరుగుదలను అరికట్టడంలో వైద్యుల పాత్ర చాలా ముఖ్యమైనదని డా. భూషణరావు అన్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో అనేక సమస్యలు ఉన్నాయనీ, అయితే ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య స్పెషలైజేషన్‌కు ప్రాధాన్యత యిస్తున్నదని డైరెక్టరు అన్నారు. కుటుంబ నియంత్రణ సిబ్బంది కష్టపడి పనిచేసి ప్రజలనుండి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని కూడా ఆయన ఉద్బోధించారు.

జిల్లా కలెక్టరు కృష్ణన్ ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణ కార్యక్రమం పటిష్ఠంగా అమలు చేయకపోతే దేశం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు.

రంగరాయ కళాశాలలోని ప్రొఫెసర్ డా. సావిత్రి ప్రసంగిస్తూ యీ శిబిరానికి చక్కని ఏర్పాట్లు చేసినందుకు జిల్లా కుటుంబ నియంత్రణ అధికారి డా. సుబ్బారావును అభినందించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకు వారికి రానుపోను ప్రయాణ ఖర్చులు, ఉచిత భోజన సదుపాయం, 15 రూపాయల భత్యం యిస్తున్నట్లు డా. సావిత్రి అన్నారు. శిబిరంలో ఆహార ఏర్పాట్లు చేయటానికి లయన్స్ క్లబ్ అంగీకరించినట్లు డా. సావిత్రి అన్నారు.

ఆపరేషన్ జరిగినవారికి రోజుకు 3 రూపాయిల చొప్పున కేటాయించడం సరిపోదనీ, యీ మొత్తాన్ని పెంచాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కందా అప్పారావు విజ్ఞప్తి చేశారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు సహకారం యివ్వడంలో కాకినాడ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. కుటుంబనియంత్రణ ప్రచారశాఖ అధికారి డా. రాధాకృష్ణారావు, ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు ఎక్కువగా కృషి జరపాలని కోరారు.

శిబిరంలో వైద్యులకు సహాయం చేయటానికి గుంటూరు నుండి వచ్చిన ప్రొఫెసర్ ప్రసాదరావు ప్రసంగిస్తూ ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతులు లోపరహితంగా లేవని యిచ్చారు. ప్రభుత్వ వైద్యాలయం సూపరింటెండెంటు డా. ఎ. భవనారాయణరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

—— o:o ——

8 వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 18: 1969 ఏప్రిలులో నిర్వహించిన 8 వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల రిజిస్టర్ల నెంబర్లు యీ దిగువ ప్రచురిస్తున్నాము.

ఇంగ్లీషులో ఉత్తీర్ణులు: 54 57 59 69 106 09 11 34 43 45 51 67 69 76 78 80 85 87 200 04 56 85 322 48 49 52 55 418 22 25 27 41 58 61 64 నుంచి 67 85 86 500 నుంచి 03 05 06 08 11 14 15 43 47 49 52 54 55 56 59 77 78 90 620 21 24 25 88 89 92 702 11 25 28 38 39 42 46 802 46 55 58 59 80 81 83 84 85 87 901 03 14 18 20 22 25 నుంచి 29 47 49 80 1009 17 18 22 26 32 40 41 52 66 77 95 1103 05 08 10 16 17 18 24 27 31 34 నుంచి 37 40 49 50 54 55 60 61 72 76 78 80 84 97 1241 59 95 1325 29 45 46 47 49 నుంచి 52 55 56 57 74 75 81 నుంచి 85 89 92 1401 03 27 40 68 71 83 91 94 98 99 1503 04 05 10 12 14 15 16 58 61 65 72 75 79 82 86 88 1617 46 47 49 52 56 57 58 60 63 68 70 71 74 77 78 83 85 87 95 1707

ఇంగ్లీషు లేకుండా ఉత్తీర్ణులు: 23 25 32 61 62 70 94 104 05 32 33 36 40 49 63 72 83 94 95 97 211 14 16 18 21 24 32 34 37 38 39 41 42 68 333 35 నుంచి 38 50 54 71 72 73 79 84 85 88 94 96 98 99 401 03 05 06 13 23 28 30 62 68 నుంచి 73 75 నుంచి 78 80 81 82 87 90 95 513 23 24 25 27 29 32 33 34 36 37 39 45 60 61 65 67 85 88 91 606 09 12 13 15 27 31 32 33 35 36 40 41 42 44 46 47 48 50 51 52 53 55 56 90 95 96 99 710 13 19 27 29 నుంచి 33 45 52 54 55 56 58 59 61 63 64 67 70 73 74 78 81 92 829 31 33 36 38 40 43 70 71 91 92 93 94 96 912 13 30 34 1000 88 152 333 59 61 63 68 నుంచి 70 78 88 432 33 47 49 65 79 95 97 501 02 07 11 23 24 25 27 29 30 31 32 33 34 35 36 42 నుంచి 51 73 80 81 84 94 96 97 603 నుంచి 06 09 నుంచి 11 15 31 32 78 53 54 72 99.

ఇంగ్లీషులో మాత్రం ఉత్తీర్ణులు: 1 12 18 19 66 67 121 23 84 255 74 75 76 98 343 నుంచి 46 416 24 29 44 573 80 81 875 97 98 99 948 1312 1418 1419 20 21 22 23 1592 93 1643 1675 1718, 1721 1723 నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు త్వరలో ఆయా అభ్యర్థులకు తెలియపరుస్తారు.

ఉత్తీర్ణులయిన అభ్యర్థుల సర్టిఫికెట్‌లు త్వరలో పంపుతారు.

ఇంగ్లీషు అప్లయిడ్ పరీక్షకు హాజరుకాని, లేదా తప్పి రాగిలి సబ్జెక్టులలో ఉత్తీర్ణులయితే వారికి సర్టిఫికెట్‌లు పంపిస్తారు. ఇంగ్లీషు అప్లయిడ్‌లో కొట్టి వేస్తారు. దానికి వారు అర్హులు కాదు.

తాడేపల్లిగూడెంలో మంత్రి వెంకటరావుకు పౌరసన్మానం

తాడేపల్లిగూడెం ఆగస్టు 18: దేశంలో ప్రజాస్వామ్యసుస్థిరతకాంక్షిత్రదలు ఉంటేనే మన మనుగడ అని అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ పేర్కొన్నారు.

ప్రజాసేవక సంఘం వారు మంత్రికి పౌరసన్మానం జరిపారు.

నుక్కలలు ఉన్న తెనుగుజాతిని ఆంధ్రప్రదేశ్‌గా రూపొందించడానికి ఎంతో కృషి జరిగిందని దానిని యిప్పుడు రెండుగా చేయాలంటున్నతెలంగాణా ఉద్యమం ప్రజాసంక్షేమానికి ఉద్దేశించినది కాదనిదానివెనుక స్వార్థపరులు ఉన్నారని శ్రీ వెంగళరావు వివరించారు.

క్రమశిక్షణ లేని ఆందోళనలే నేటి అశాంతికి కారణమని శ్రీకాకళం జిల్లాలో పర్యటించి సక్రమైనటువంటి చర్యలు తీసుకోవటానికి అచట సమాలోచనలు జరిపామన్నారు.

పర్సనైటు ఉద్యమాన్ని ప్రభుత్వం అరికట్టుందని ప్రజాస్వామ్యంలో విశ్వాసంకల ప్రజ సదుంకట్టి ముందుకు రావాలని బాధ్యతగుర్తించాలనిఆయనవిజ్ఞప్తి చేశారు.

పురపాలసంఘక అధ్యక్షులు శ్రీ ఈలి అంజయ్యలు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు ప్రసంగించారు. ఉపాధ్యక్షులు శ్రీవి. వెంకటేశ్వర్లు వందనసమర్పణ చేశారు.

శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతనుసందమూరులో జరిగిన సభలో శ్రీవెంగళ రావు ప్రసంగించారు. ఎర్రకాలువ ప్రాజెక్టుకోసం కృషి చేస్తామని మంత్రి చెప్పారు.

ఎర్రకాలువ ప్రాజెక్టు పని వాలుగువ్రణాళికలో చేర్చించవలసిందిగా కానసభ్యులు శ్రీ బుచ్చిరాయుడు కోరారు.

తువ్వనపల్లిలో శ్రీ టి. వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలోఆంతరంగిక వ్యవహార మంత్రి శ్రీ జలగం వెంగళరావు పాల్గొన్నారు.

గణపవరం సమితి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడవలసిందిగా సమితి అధ్యక్షులు శ్రీ జి. వెంకట్రామయ్య కోరారు. (స్వ. వి.)

రోజుకు 25వేల లీటర్ల పాల సేకరణకు కృషి

అక్టోబరుతరువాతగుంటూరుజిల్లాలో సాధించాలని సంకల్పం: అభివృద్ధి మండలి సమావేశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 18: ఎడతెరిపిలేకుండా వర్షాలు కురియడంవల్ల గుంటూరు జిల్లాలో నాల్గు యీ నెల 20వ తేదీకి పూర్తి కావచ్చు పని గుంటూరు జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో తెలియ జేయడం జరిగింది.

పేరాలం, పర్చూరు సమితులలో పెద్ద పంట కాలువ నీరు అలస్యంగా వచ్చింది. వారు నారుమళ్లు పెంచడం ప్రారంభించారు. నెల్లూరులో ఖరీదు చేసిన విత్తనాలు బాపట్ల డివిజనులో పంపిణీ చేశారు. 57 వేల రూపాయల విలువ గల 635 బస్తాలు పంపిణీ చేశారు. క్రిప్టియన్ సహాయ సంస్థ కూడా 450 బస్తాల విత్తనాలు పంపిణీ చేసింది.

పొన్నూరు, బాపట్ల వీరాల ప్రాంతాలలో పస్యరక్షణ చర్యలకు ప్రతి వి. ఎల్. దుక్కుకు 100 ఎకరాలు కేటాయించారు. బస్తాకు 10 రూపాయిల సబ్సిడీ.

పాలసేకరణ సహకార కింద దోనూడి నుండి పెదపద్దులూడి రోడ్డు వెంట గల గ్రామాలలో ప్రస్తుతంరోజుకు4200లీటర్లపాలుసేకరిస్తున్నారు. రోజుకు 10 వేల లీటర్ల పాలుసేకరించే లక్ష్యంతో పరి నాలుగు రూటులను నేటట్టు దలచారు. 69 అక్టోబరు నాటికి 25 వేల లీటర్లు సేకరించడానికి కృషిజరుగుతుంది. అప్పటికి పాలశీతల కేంద్రాలు పని ప్రారంభించగలవని భావిస్తున్నారు. గుంటూరు పట్టణంలో మరి 10 పాల విక్రయ కేంద్రాలు ప్రారంభిస్తారు. ప్రస్తుతం రోజుకు వేయి లీటర్ల పాలు అమ్ముతున్నారు. సంవత్సరాంతానికి ఆరువేల లీటర్లు రోజుకు విక్రయిస్తారు. అయిదు పశు సంవర్ధక కేంద్రాలలో కృత్రిమ పశు సంవర్ధకం యీ సంవత్సరంలో ప్రారంభిస్తారు. 10వ తేదీ వరకూ పని ఏర్పాటుగావిస్తారు.

ఎక్కువ పాలిచ్చే పశువుకూర్చుదానికి ప్రోత్సహించే నిమిత్తం లాభ నష్టాలు లేకుండా పశువుల దానాలు అన్ని పశు సంవర్ధక కేంద్రాలలో సప్లయి చేస్తారు.

జిల్లాలో ప్రస్తుతం గల 150 చిన్న తరహా పరిశ్రమలు విస్తరించి చేయడానికి కొత్తవాటిని ప్రారంభించడానికి ఆర్థిక సహాయం చేస్తారు. స్టేటుబ్యాంకు, తదితరవాణిజ్య బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారం అందచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తవుడు నుండి నూనె తయారు చేసే పరిశ్రమ ఈ సంవత్సరంలో నెలకొల్పుతారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించిన యీ సమావేశానికి వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఆర్. వరసింహారెడ్డి పశువుల్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ జి. వి. రెడ్డయ్య, ఒంగోలు సబ్ కలెక్టర్ శ్రీ యు. రాజేంద్రరావు, ఆర్. డి. వో. శ్రీ టి. సి. పాండురంగారావు, తెనాలి ఆర్. డి. వో. శ్రీమతి నరసింహారావు పర్చూరుపేట ఆర్. డి. వో, శ్రీ ఎస్. నాగభూషణరావు, పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ టి. రాధాకృష్ణమూర్తి డి. పి. ఆర్. వో. శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి తదితర జిల్లా అధికారులు, బి. డి. వో.లు సమావేశానికి హాజరయినారు.

కొఠారి కమీషను పథకంక్రింద 130 జూనియర్ కాలేజీలు

అవనిగడ్డ సభలో విద్యామంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

బందరు, ఆగస్టు 18: కొఠారి కమీషను సూచించిన పథకం 1—6 లో ప్రారంభించబడి నేటికి క్రింది తరగతులు అనులు జరిగి 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి రెండేండ్ల ఇంటర్ మీడియట్ కోర్సులు ఈ జూనియర్ కాలేజీలు ఈ నడవడి రాష్ట్రంలో 130 ప్రారంభం అయి 10 రోజుల్లో మరి ప్రారంభించబడుతున్నాయని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నెబ్బ రాత్రి అవనిగడ్డలో జూనియర్ కళాశాల ప్రారంభం చేస్తూ చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

ఈ నాడు ప్రారంభించబడుతున్న ఈ జూనియర్ కళాశాలలు గురించి భయ సందేహాలు వదిలివేసి సక్రమంగా నిర్వహించాల్సిందిగా అధ్యాపకులను కోరుతున్నాను.''

ఈ కళాశాల ఏర్పాటుకు విధి నియమాలలో చూపిన ఉత్సాహం, పట్టుదల యిక ముందు కూడా చూపటం ఎంతైనా అవసరం. ఏలోపమైనా రీతిలోకళాశాలకు కావలసిన వసతులు సమకూర్చుకొనుటలో కార్యదీక్షతో కృషి చేయాలి అని మంత్రి సలహా యిచ్చారు.

ఇక్కడి కళాశాలకు జ్యోతిని వెలిగించి కొబ్బరికాయకొట్టి మంత్రి ప్రారంభోత్సవంజరిపారు.

కళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు స్వాగతం చెప్పి, నివేదిక అందచేశారు.

శ్రీ గద్దె వెంకట సత్యనారాయణ స్వాగత పత్రం చదివారు.

అధ్యాపకులు పక్షాన తమ సాధక బాధలు గురించి మంత్రికి వినతి పత్రం అంద చేయబడింది.

సభకు అధ్యక్షత వహించిన కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, అధ్యాపకులు— విద్యార్థులు— సంరక్షకులు తమ తమ బాధ్యతలు గుర్తెరిగి సంతృప్తి కరంగా కళాశాల నిర్వహించేందుకు కడుంకట్టాలన్నారు.

శాసన సభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు. జిల్లాలో అన్ని విధాలా వెనుకబడి మారుమూలగా పడిఉన్న దివిసీమలో జూనియర్ కళాశాలకు అనుమతించి, ప్రారంభోత్సవానికి వచ్చి పాల్గొన్న మంత్రికి కృతజ్ఞత తెలిపారు. త్వరలోనే సమగ్ర కళాశాలగా రూపొందుతుందని తమ విశ్వాసం వెల్లడించారు.

జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మండల శ్రీనివాసరావు, అవనిగడ్డ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ అప్పనపల్లి సత్యనారాయణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు కూడా ప్రసంగించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి కె. ఎస్. వెంకటస్వామి, కృష్ణా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కె. సూర్యనారాయణరావు, పట్టణపెద్ద శ్రీ పి. వి. సుబ్బయ్య ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు.

కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు

హైకోర్టు నోటీసు

బందరు, ఆగస్టు 18: స్థానిక కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పాలక వర్గం మేనేజింగు 16 మంది సిబ్బందిని తొలగించి వారి జీతాలు జరుగకుండా అంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ నెల 25వ తేదీ "స్టే" ఆర్డరు యిచ్చింది. (స్వ.వి)

జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్, పాండిచ్చేరి-6.

డైరెక్టరు ఇమర్జెన్సీ అప్‌హోల్డింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరపున జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ పాండిచ్చేరి—6 లో 1—10—69వ ప్రారంభము కానున్న సెషన్‌కు ఈ క్రింది పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సులలో ప్రవేశ నిమిత్తము అర్హతలున్న రిజిస్టర్డు మెడికల్ గ్రాడ్యుయేట్ల నుంచి, అవసరమైన యితర సర్టిఫికేట్లతో దరఖాస్తులు నిర్ణీత ఫారములోకోరబడుచున్నవి. కోర్సులు: -(1) డిప్లమా యిన్ అనీస్థీసియాలజీ (డి. ఎ) (2) డిప్లమా యిన్ పాథాలజీ - రినో - లారినోగాలజీ (డి. ఎల్. ఒ) (3) డిప్లమాయిన్ అప్తాల్మాలజీ (డి.ఒ) (4) డిప్లమాయిన్ చైల్డ్ హెల్త్ (డి. సి. హెచ్) (5) డిప్లమా యిన్ ఆబ్స్టెట్రిక్స్ & గ్యనకాలజీ (డి. జి. ఒ.) (6) డిప్లమా యిన్ క్లినికల్ పాథాలజీ(డి సి. పి), దరఖాస్తుఫారం, ప్రాస్పెక్టసులను రు. 1 - 50 లను రాయంగా లేదా మనీఆర్డరు ద్వారా చెన్నయిలో పై యిన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ నుంచి పొందవలెను. పోస్టల్‌ఆర్డర్లు, చెక్కులు అంగీకరించరు. సక్రమముగా పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేది 6 సెప్టెంబరు, 1969 గడువు. తేదీకిమించి దాఖలగు దరఖాస్తులు న

ప్రభుత్వ చర్యలపై వివరణాత్మక చర్చ అవసరం

ప్రజాస్వామ్యానికి హానికరం : సుపరిచిత పార్లమెంటేరియన్ భరత్‌రామ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ప్రభుత్వం ప్రకటన పెట్టిన ఒక చర్యను గురించి స్వేచ్ఛగా తమ అభిప్రాయం వెల్లడించడానికి భారతీయులలో ఏ వర్గమైనా భయపడినట్లయితే, అలా వారు బయటి దీరోజు ప్రజాస్వామ్యానికి చెడరోజు కాగలదని, ప్రముఖ పార్లమెంటేరియన్ డాక్టర్ భరత్‌రామ్ నిన్న రాత్రి యిక్కడ హెచ్చరించారు.

తాము చెప్పదలచింది నిర్మొహమాటంగా చెప్పడానికి ప్రజలు భయపడుతూండడం గత నెల రోజులుగా తాము గమనిస్తున్నామని ఆయన అన్నారు.

పంజాబ్, హర్యానా, ఢిల్లీ వాణిజ్య పారిశ్రామిక మండలులు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ఆయన పై విధంగా చెప్పారు. డాక్టర్ భరత్‌రామ్ అంతర్జాతీయ వాణిజ్య మండలి అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు ఆయనను అభినందించడానికి ఈ సభ జరిగింది.

భరత్ ఆర్థిక విధానాలు, అంతర్జాతీయ వాణిజ్య వర్గాలు సరిగా అవగాహన చేసుకోవడానికి, అంతర్జాతీయ సంస్థ అధ్యక్షుడుగా తాను నిరంతరం కృషి చేయగలమని డాక్టర్ భరత్‌రామ్ చెప్పారు.

భారత ప్రభుత్వం లక్ష్యిక విధానాలలో కొన్నింటిపట్ల విభేదాలు చెప్పబడిన్నట్లు కొన్ని శంకలున్నాయని, కాని ప్రభుత్వ విధానాలు తార్కికమైనవని తాము వారికిచ్చే చెప్పగలుగుతామని ఆయన వివరించారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు ప్రసంగిస్తూ "వినాశ నిర్వాణపోయ్యాం" దేశ ఆర్థిక వ్యవస్థ గురించి "నోటి కొద్దీ నట్లు మాట్లాడడం"న్ని నిరసించారు. దేశ ఆర్థిక వ్యవస్థ కోలుకున్నదని, "వ్యాపారయిక విప్లవం" దినదినీ బుజువు చేస్తున్నదని ఆయన అన్నారు.

బ్యాంకుల జాతీయీకరణనుగురించిన "కొన్ని అపోహలు"ను ప్రస్తావిస్తూ, సైనేటు రంగానికి నష్టం కలగించగల విధానాలు ప్రభుత్వం అనుసరించబోదని ఆయన పార్లమెంటుకు హామీ యిచ్చారు.

బ్యాంకుల జాతీయీకరణ వల్ల, ప్రభుత్వానికి, వాణిజ్య వర్గాలకు మధ్య సామ్రాజ్యం పెరిగి గలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

—:o:—

పార్లమెంటు కాంగ్రెస్ నాయకత్వం

వారి ఎన్నిక సిన్హా సూచనపై ఆగా, శశిభూషణ్‌ల విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: పార్లమెంటు కాంగ్రెసు పార్టీ నూతన నాయకుణ్ణి ఎన్నుకోవాలని శ్రీమతి తారకేశ్వరీసిన్హా చేసిన సూచనను కాశ్మీర్‌కు చెందిన పార్లమెంటుసభ్యుడు శ్రీ సయ్యద్‌లహ్మద్‌ఆగా, శ్రీ శశిభూషణ్ నిన్న విమర్శించారు.

ఇది దురదృష్టకరమైన ఎత్తుగడ. పార్లమెంటు కాంగ్రెసు పార్టీలో బలాబలాలు తెలుకునేందుకు కేవలం నిన్నటితో చేస్తున్న ప్రయత్నమిది అని వారు ఇక్కడ ఒక సమిష్టి ప్రకటనలో పేర్కొన్నారు.

క్రమశిక్షణ పాటించడమే, సమర్థతా పెంచుతున్నవారు బ్యాంకులను జాతీయం చేయడంలో ఆమె తీసుకున్న సాహసోపేతమైన చర్యను విధ్వంసం చేయాలన్న భావంతో పని చేస్తున్నారని కూడా వారు ఆరోపించారు.

సిద్ధాంతపరంగా ఇలాంటి వివాదాలు రావడం కాంగ్రెసుకు కొత్త కాదు. మహాత్మా గాంధి నాయకత్వాన నూతన రాజకీయ విప్లవం ప్రవేశపెట్టబడినప్పుడు కూడా కాంగ్రెసు ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొన్నది. పార్టీ అర్థిక కార్యక్రమాన్ని అమలు పరుస్తున్న సమయ ఇలాంటి సంక్షోభం తప్పదు అని వారు వివరించారు.

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ఉన్న వివిధభాషా వర్గాలవెక్కలు

సేకరించేందుకు సంఘాన్ని వేయడం విషయమే ప్రభుత్వ పరిశీలన : ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18: ఆంధ్రప్రదేశ్ సరిహద్దులలో నివసిస్తున్న వివిధభాషా వర్గాలవారికి సంబంధించిన వివరాలు సేకరించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మేలాకాన సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరమిస్తూ, ఇరుగుపొరుగున గల మైసూరు, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు తనకు చెందుతాయని ఆంధ్రప్రదేశ్ వారిస్తున్నదనీ, తమిళనాడుకు గల సమస్యలు పటాన్చెరు మాత్రం ప్రతిపదికగా పరిష్కరించుకోవడం జరిగిందనీ కూడా చెప్పారు.

ఈ సందర్భంలో అనుసరించదగు సూత్రాలను పద్ధతులను నిర్ణయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ఇదివరకే కోరిందనీ, కేంద్రప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదనీ నిర్ణయం జరుగగానే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కూడా ముఖ్యమంత్రి కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

సరిహద్దు ప్రాంతాలలో భాష ప్రతిపదికగా జనాభా లెక్కలు సేకరించడం సాధ్యం కాదని జనాభా లెక్కల కమీషనర్ తెల్పారని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అయినప్పటికీ జనాభా లెక్కల రికార్డులలో అలాంటి సమాచారం ఉన్నట్లయితే రాష్ట్రప్రభుత్వం దానిని సేకరిస్తుందన్నారు.

ఇరుగుపొరుగు రాష్ట్రాలలో నివసిస్తున్న తెలుగువారి పిల్లలకు తెలుగులో విద్యాబోధన జరిగేట్లు చూచేందుకు చర్యలు తీసుకునే విషయం రాష్ట్రప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

—:o:—

ఉత్తర ఐర్లాండులో మతకలహాలు

8 మంది మృతి : 300 మందికి గాయాలు

బెల్‌ఫాస్ట్, ఆగస్టు 18: ఉత్తర ఐర్లాండ్ కాథలిక్కులు, ప్రొటెస్టాంటులకు మధ్య గత కొన్ని రోజులుగా వీధి పోరాటాలు జరుగుతున్నవి.

ఈ కొట్లాటలలో రివాల్వర్లు, తుపాకులు, కత్తులు ఉపయోగించ బడుతున్నవి. ఇంత వరకు ఎనిమిది మంది మరణించారని, 310 మందికి పైగా గాయపడినారని పేర్కొనబడింది. ఉత్తర ఐర్లాండ్ బ్రిటన్‌లో ఒక రాష్ట్రం. ఇక్కడి మత కలహాలను అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం వెయ్యి మంది సైనికులను పంపింది. ఈ కొట్లాటలు నిన్నటికి కొద్దిగా సద్దుమణిగినట్లు కనిపించింది. ఇళ్ళు, లుప్తులు కోల్పోయిన రాథలిక్ కుటుంబాల వారుమేరి మంది బెల్‌ఫాస్ట్ నగరం నుంచి బయలుదేరి రక్షణ శాఖవారు ఏర్పాటు చేసిన శిబిరాలకు తరలి వస్తున్నారు. ఉత్తర ఐర్లాండ్‌లో కాథలిక్‌లు మైనారిటీ స్థానంలో ఉన్నారు.

ఉత్తర ఐర్లాండ్‌లో ప్రొటెస్టాంట్‌ల దుష్ట రాజ్య చర్యలను ఖండిస్తూ జనరల్ ఒక ప్రకటన చేశారు. కాథలిక్కులకు కూడా సమాన హక్కులు ఉండాలన్నారు.

—:o:—

హిరోషిమాలో విద్యార్థులు, పోలీసుల మధ్య సంఘర్షణ

టోక్యో, ఆగస్టు 18: హిరోషిమా యూనివర్సిటీ ఆవరణలో నిన్న పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్రమైన పోరాటం జరిగింది.

సుమారు 1200 మంది పోలీసులు విద్యార్థులను చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు. విద్యార్థులు యూనివర్సిటీ ఆవరణలోని ఒక భవనాన్ని ఆక్రమించారు. భవనాలపైకి ఎక్కి పోలీసులపైకి రాళ్ళు విసరడం మొదలుపెట్టారు.

ఈ పోరాటం సందర్భంలో పోలీసులు అనేకమంది విద్యార్థులను అరెస్టు చేశారు. యూనివర్సిటీ వ్యవహారాలలో అమెరికా పాత్ర వుండాలని కోరుతూ ప్రారంభించిన ఉద్యమం క్రమంగా విద్యార్థులు గత పిబ్రవరినుంచి యూనివర్సిటీ భవనాలను ఆక్రమించుకున్నారు.

ఉత్తర కొరియాలో అమెరికా హెలికాప్టర్ కూల్చివేత

సియోల్, ఆగస్టు 18: ఒక అమెరికా హెలికాప్టర్‌ను నిన్న సౌత్ సముద్రంలో సియోల్‌కు 35 మైళ్ళ దూరంలో ఉత్తర కొరియా దళాలు కూల్చివేశాయి.

దీనిలో ముగ్గురు వ్యక్తులు వున్నారు. హెలికాప్టర్ నిన్న తెల్లవారు 11 గంటల ప్రాంతంలో ఉత్తర కొరియా భూభాగంలో కూల్చివేయబడింది. ఈ హెలికాప్టర్‌ను వారు శిక్షణ కార్యక్రమంలో వున్నారని దక్షిణ కొరియాలోని అమెరికా ప్రతినిధులు తెలిపారు.

రంజీ ట్రోఫీ క్రికెట్:

కేరళకు 5 వికెట్ల నష్టం

హైదరాబాద్‌కు విజయం సూచన

తిరువనంతపురం, ఆగస్టు 18: కేరళ, హైదరాబాద్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో మూడవరోజు నేడు భోజన విరామ సమయానికి కేరళ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 36 పరుగులు చేసింది.

అంతకుముందు హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 260 పరుగులు డిక్లేర్ చేసింది. కేరళ మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు సాధించింది.

హైదరాబాద్ జట్టులో జయంతిలాల్ సెంచరీ కొట్టాడు. హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్ వివరాలు: కృష్ణమూర్తి—4, అబిద్ అలీ—18, అబ్బాస్‌అలీబేగ్—34, సుటన్‌కి—2, అబ్దుల్‌హమీద్—33, జయంతిలాల్—124 (నాట్ అవుట్), వాసిక్—45 (నాట్ అవుట్) అదనం—0, మొత్తం—260. కేరళ జట్టులో మణిలాల్‌కుమార్ మూడు వికెట్లను, రవీంద్రన్ రెండు వికెట్లను పడగొట్టారు.

—:o:—

సెప్టెంబరు 18 నుంచి సమ్మె

కేరళ ప్రభుత్వోద్యోగులు సెకండరీ ఉపాధ్యాయుల నిర్ణయం

కాలికట్, ఆగస్టు 18: ఉద్యోగ భద్రత కోసం తా, సెప్టెంబరు 18వ తేదీ నుంచి సమ్మె చేయాలని కేరళ ప్రైవేటు సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు నిర్ణయించుకున్నారు.

ప్రైవేట్ పాఠశాలలనుంచి ప్రభుత్వం తీసుకోవలసిన సూచించే ఒకరీతిగానాన్ని పరిశీలించేందుకు ప్రత్యేక మహాసభను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించుకున్నారు.

డాక్టర్ ఫిలిప్ బ్లెయిబర్గ్ మృతి

గుండె బదలాయింపబడి 19 మాసాలు జీవించిన కేప్‌టౌన్ దంతవైద్యుడు

కేప్‌టౌన్, ఆగస్టు 18:

గుండె బదలాయింపు శస్త్రచికిత్స చేయబడిన డాక్టర్ ఫిలిప్ బ్లెయిబర్గ్ నిన్న రాత్రి యిక్కడ గ్రూట్ సర్వీర్ ఆసుపత్రిలో మరణించారు.

గుండె బదలాయింపు శస్త్రచికిత్స జరిగిన వారిలో అత్యధిక కాలం—19 మాసాలు, 15 రోజులు— బ్రతికినది ఆయనే. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

1968 జనవరి 2న తేదీన ప్రపంచ ప్రఖ్యాతి పొందిన యిదే గ్రూట్‌సర్వీర్ ఆసుపత్రిలో, శ్వేతే తరుణైన ఒక ఫ్యాక్టరీకార్మికుని గుండెను ఆయనకు అమర్చడం జరిగింది.

దంత వైద్యుడుగా పని చేసి రిటైరయిన డాక్టర్ బ్లెయిబర్గ్ రగ్బీ ఆటగాడుగా పేరు పొందాడు. గుండె బదలాయింపు శస్త్రచికిత్సలో అగ్రగామి అయిన ప్రొఫెసర్ క్రిస్టియన్ బ్నార్డ్ చేత ఆ చికిత్స చేయించుకున్న వారిలో రెండవ వారు.

గత గురువారం నాడు ఆయన పరిస్థితి విషమించగా ఆసుపత్రిలో చేర్చడం జరిగింది.

ఆయన శరీరం కొత్తగుండెను తిరస్కరించడాన్ని నిర్ధారించడానికి వైద్యులు అమితంగా శ్రమ పడవలసి వచ్చింది. ఆయన పరిస్థితి కొద్దిగా మెరుగైందని మొన్న ఆసుపత్రి అధికారులు ప్రకటించారు.

కొత్తగుండె అమర్చిన మూడు మాసాల తర్వాత డాక్టర్ బ్లెయిబర్గ్ తమ మామూలు జీవితం కొనసాగించారు. శస్త్ర చికిత్స జరగక పూర్వం ఆయన తమ చేయి కూడా ఎత్తలేక పోయేవారు. శ్వాస పీల్చడానికి ఎంతో కష్టపడేవారు. ఆయన గుండె ఎంతగా చెడిపోయిందంటే, దానిని తొలగించిన అనంతరం దానిని పరీక్షించిన వైద్యుడు "లుబి శవం నుంచి తీసిన గుండె అని ప్రమాణంచేసి చెప్పవచ్చు" అన్నారు.

గ్రూట్‌సర్వీర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సకు ఆయనను తీసుకు వెడుతుంటే శస్త్ర చికిత్సకు తను అంగీకరించలేక పోతే ఆయన మరికొన్నిరోజులు బ్రతుకుదురేమోనని ఆయన భార్య అన్నది.

1968 మే 12న గుండె బదలాయింపు పొందిన ప్రెంచి డెంటిస్ట్ క్రైస్తవ మత గురువు ఫాదర్ జెమియన్ బవుర్సీ యిపుడు అలాంటి శస్త్రచికిత్స పొందిన వారిలో అత్యధిక కాలం జీవిస్తున్న వారైనారు. ఆయన శరీరం కూడా రెండు సార్లు ఆ గుండెను తిరస్కరించడం, ఆయన కోలుకోవడం జరిగింది. గుండె బదలాయింపు జరిగిన మరో యిద్దరు ఫ్రెంచివారు కూడా బ్రతికే ఉన్నారు.

రాజ్యాంగంపట్ల మార్క్సిస్టుల వైఖరి

బి. టి. రణదివె వివరణ

త్రివేంద్రం, ఆగస్టు 18: విప్లవంలేకుండ ప్రజాస్వామ్యమనేది సాధ్యం కాదని ప్రజల మనసులలో వున్న భ్రమలు తొలగించి, విప్లవోన్ముఖులను చేయడానికి తమ పార్టీ ప్రజాస్వామ్యయుతమైన అన్ని చర్యలను సైకొనగలదని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ బి. టి. రణదివె, భారతీయ సాంఘిక శాస్త్ర అధ్యయన కేంద్రం వారు ఇక్కడి ఫ్రెండ్స్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ రణదివె 'భారత రాజ్యాంగం, విప్లవ మార్గం' అనే అంశం పై ప్రసంగిస్తూ ఈ విధంగా చెప్పారు.

రాజ్యాంగాన్ని భగ్నం చేయాలని మార్క్సిస్టులు ప్రయత్నిస్తున్నారని ఇటీవల విన్పిస్తున్న ఆరోపణలను ఆయన ఖండిస్తూ, భారత రాజ్యాంగానికి తీవ్రమైన ప్రమాదం మార్క్సిస్టుల నుంచి కాక, పార్టీ—భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గం నుంచే వస్తున్నదనీ, మన రాజ్యాంగ నిబంధనలు తమ వర్గానికి వ్యతిరేకమైనవని ప్రతి సందర్భంలో భారత్ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం విధ్వంసమైందని అంటూ కేకలు వేస్తున్నారని, కాని రేపు నాడు ప్రజాస్వామ్య శక్తుల వాణి బలంగా వున్నదనీ, ప్రస్తుత సాంఘిక వ్యవస్థలో మార్పులు తీసుకు రావడానికి ప్రజల చర్యలు తీసుకోవాలని, నూతన ప్రజాస్వామ్యం వైపు జనతా ప్రజాస్వామ్యం — వైపు పురోగమించాలని ఆయన అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవ చర్య ద్వారా పెట్టుబడిదారులకు, సామాన్య ప్రజలకు మధ్య అప్పుడే యుద్ధానికి 'గిరిగీత' చేయబడిందని, అభివృద్ధి నిరోధకులు ఎంతగా గోల చేసినా భూస్వామ్యవాదులు తల క్రిందులు కాబోవనీ రణదివె అన్నారు.

ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగాను, బలంగాను లేకపోతే అభివృద్ధి నిరోధకులు పైచేయిగా మారి ఇండోనేసియాలో సంభవించిన పరిణామాలు భారత్‌లో కూడా రాగలవని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికలు

మార్చి 1న ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: రాష్ట్రపతి ఎన్నికలు మార్చి 1న ప్రారంభమవుతాయని ఎన్నికల కమీషనర్ నిన్న ప్రకటించారు.

ఆలుకూలి సమ్మెలు

నలుగురి మృతి

బొంబాయి, ఆగస్టు 18: ఆలుకూలి సమ్మెలో నలుగురు మృతి చెందారు. ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో ఉన్న ఖోపోలీ గ్రామంలో ఆలుకూలీలు సమ్మెలో పాల్గొన్నారు. ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో ఉన్న ఖాలాపూర్ గ్రామంలో 200 మంది పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలో పాల్గొన్న వ్యక్తులు ఎగతాళి చేసినందుకు ఆగ్రహించి పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో నలుగురు మరణించారు.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18: హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో పోలీసు పరిధులలో నలుగురు కంటే ఎక్కువమంది సమావేశం కావడాన్ని హైదరాబాద్, సికిందరాబాద్ పోలీసు కమీషనర్ 22వ తేదీవరకు నిషేధించారు. శాంతిభద్రతల డిప్యూటీ పోలీసు కమీషనర్ అనుమతి లేందుగా తీసుకోకుండా నలుగురి కంటే ఎక్కువమంది సమావేశం కారాదు.

మంగళూరు విద్యార్థులకు మరణ శిక్ష

పశ్చిమ ఉత్తరప్రదేశ్ సైనికాధికారి నిర్ణయం

మంగళూరు, ఆగస్టు 18: పశ్చిమ ప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లరి పరిణామాలకు ముగ్గురు విద్యార్థులను తుపాకీతో కాల్చివేయాలని సత్రపు ఫ్రంటియర్‌లోని ఒక సైనిక న్యాయస్థానం నిన్న తీర్పునిచ్చింది. శిక్షాకాల వార్తాపత్రిక 'రెడ్‌స్టార్' దీన్ని తెలియజేసింది.

ఎర్రన్న విద్యార్థి సమీపం ఒక దానిలో 15 రోజుల క్రితం కాల్పు చేయగలరో వారు పేర్కొన్నారని, తీర్పులో శ్రీలంక విద్యార్థుల పిల్లలు వున్నారని వారి కాలేజీ రెడ్‌స్టార్ తెలియజేసింది.

నేత్రపోలీసులు ప్రదర్శించిన మరి ముగ్గురికి 15 సంవత్సరాల శిక్ష శిక్ష [illegible] ది.

హిందీభాషా వ్యాప్తిలో జాగ్రత్త అవసరం

— మొరార్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 18: హిందీ ప్రచారం విషయంలో జాగ్రత్త. నెమ్మదిగా వ్యవహరించడంలేదని హిందీ రాష్ట్ర కర్మలకు మాజీ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ హెచ్చరించారు.

ఢిల్లీ రాష్ట్ర హిందీ సాహిత్య సమ్మేళనంలో ప్రసంగించిన శ్రీ దేశాయ్ నిన్న ప్రారంభిస్తూ, ఇంగ్లీషు వ్యవహారం అందించిన పరిస్థితి వల్ల హిందీ వ్యాప్తికి లోటుపాటు కలగనే కాక, దానివల్ల ఇంగ్లీషు కొనసాగాలన్న వాదనకు మరింత బలం చేకూరే ప్రమాదమున్నదని అన్నారు.

ప్రజల దృష్టిలో భారతీయ భాషలప్రాధాన్యతను పెంచి పనిచేయడానికి ప్రజలు పాలకులు శ్రీ దేశాయ్ సమర్థించారు.

హిందీయేతర రాష్ట్రాలలోని స్థానిక పరిస్థితులను సమర్థవంతంగా అర్థం చేసుకొని, హిందీకి సమతూల్య స్థానాన్ని కలిగించేందుకు హిందీ ఉపాధ్యాయులను తయారు చేయవలసిందిగా శ్రీ మొరార్జీ కోరారు.

హిందీ భాషను సులభతరంచేసి, ఇప్పుడే దానిని ఉపయోగించే భాషగా చేయాలని శ్రీ మొరార్జీ సూచించారు. ఇది ఇప్పుడు సంక్లిష్టంగా ఉన్నదన్నారు.

ఈ సందర్భంగా శ్రీ రాజా సాహెబ్ సింగ్, శ్రీ విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ జ్ఞానేంద్ర, సురుచర్ విద్యా హిందీ భాషకు చేసిన సేవకు గుర్తింపుగా పురస్కారాలను బహూకరించారు.

మీ అందం మేమాత్రం తగ్గకుండా వుండేందుకు...

లక్ష్మీ మిల్స్ కంపెనీ లిమిటెడ్ కోయంబుత్తూరు

ప్రత్యేక వస్త్రాలకు విఖ్యాతం

నిత్యం ధరించేందుకు, అన్ని సందర్భాలకు అనుగుణమైనవి. అందమైనవి. లక్ష్మీన్, బాలీనా వాయిల్స్. వేలకొద్దీ మధురమైన పడనివి, అద్భుతమైన డిజైన్లు. లక్ష్మీన్ బాలీనా వాయిల్ బాలీనా—వాయిల్స్‌లో సాటిలేనిది.

అమ్మకపు ఏజెంట్లు: వెంకటేశ్ వస్త్రాలయ మద్రాసు.1. రామ్‌కో స్వదేశీస్. కోయంబుత్తూర్. రిటెయిల్ షో రూమ్: 17/93, ఓవనకర వీధి, కోయంబుత్తూర్.

లక్ష్మీన్ బాలీనా వాయిల్స్

Criterion LM 2189TE

వోల్టంఫోస్

ఫైఎం.పి.గంగన్న అఖిల భారత పరి సాగుబడి పోటీలో ప్రథమ బహుమతి గెల్చుకోడానికి... దానికితోడు క్రిసిపేరిటీ బిరుదు పొందడానికి తోడ్పడింది

పాదారణంగా హెక్టార్‌కి సగటున 3,000 కిలోగ్రాములు ఉండే దిగుబడికి మారుగా హెక్టార్‌కి 10,517 కిలోగ్రాములు ఫలసాయాన్ని పొందటం అపూర్వం. అదే కర్నూల్ జిల్లాలోని ఎమ్మిగనూరులో ఉన్న తమ 400 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో శ్రీ ఎం.పి. గంగన్న సాధించిన అద్భుతం.

అంతేకాకుండా ఇండియాలో మొట్ట మొదటిదీ, ప్రఖ్యాతిగాంచినదీ అయిన ఎస్. పి. మిశ్రమ ఎరువు ఫాస్ఫమ్‌ఫాస్ 16:20 ఆయనకి ఈ అపూర్వమైన దానిని సాధించడానికి సహాయపడింది....ఆయన పొలంలో ఫలసాయం అత్యధికంకావడానికి తోడ్పడింది.

రెండుసార్లు అఖిల భారత పరి సాగుబడి పోటీలలో విజయాన్ని సాధించినట్టి అభివృద్ధి సాధకుడైన ఈ ఆంధ్ర వ్యవసాయదారుడు రాష్ట్రస్థాయి పరి సాగుబడి పోటీలలో కూడా మూడు అవార్డులను పొందియున్నాడు.

ఆయన మాకు రాసిన ఒక ఉత్తరంలో ఇలా అన్నారు: "తమ భూములనుంచి ఎక్కువ ఫలసాయాన్ని పొందాలనుకున్న నాలోటి వ్యవసాయదారులకు ఫాస్ఫమ్‌ఫాస్‌ను నమ్మకంగా నేను సిఫార్సు చేస్తాను."

శ్రీ ఎం. పి. గంగన్న

FACT ...Foremost name in fertilisers!

ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్,
ఉద్యోగమండల్, కేరళ.

ఏరియా ఆఫీస్:
షాపూర్‌వాడి, పో.బా. నెం. 31,
హైదరాబాద్-4. ఆం.ప్ర.

కోస్తా ఆంధ్ర, రాయలసీమలలో డిస్ట్రిబ్యూటర్లు:
ది మైసూర్ ఫెర్టిలైజర్స్ కంపెనీ,
విజయవాడ మరియు నంద్యాల్.

CriterionFT2216TE

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad Phone : Vijayawada 5667 & 5226.